
19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం 26 నవంబరు 2025
పేజీలు 8

# మార్కాపురం జిల్లాకు గ్రీన్‌సిగ్నల్

**నాలుగు నియోజకవర్గాలతో ఏర్పాటుకు ఆమోదం -ఆరు నియోజకవర్గాల పరిధిలో ప్రకాశం జిల్లా**
**అద్దంకి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు -పది నియోజకవర్గాలతో రెండు జిల్లాలుగా ఉమ్మడి ప్రకాశం**
**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు - పశ్చిమ ప్రాంత ప్రజల కల సాకారం**




సూర్యప్రతినిధి, ఒంగోలు


మార్కాపురం జిల్లా ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంత్రుల కమిటీ ఇచ్చిన సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి ఆమోదం లభించింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని పశ్చిమ ప్రాంతవాసులు కలను సాకారం చేసేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా ఏర్పాటు కానున్న మార్కాపురం జిల్లాలో మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలు ఉండనున్నాయి. మొత్తం నాలుగు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుంది. ప్రకాశం జిల్లాను ఆరు నియోజకవర్గాల పరిధిలోకి తీసుకురానున్నారు. ఒంగోలు, కందుకూరు, కొండపి, దర్శి, సంతనూతలపాడు, అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో కొనసాగుతాయి. మార్కాపురం జిల్లా ఏర్పాటు పట్ల పశ్చిమ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రకాశం జిల్లా నుంచి విడిపోయిన అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు తిరిగి సొంత గూటిలోకి రావడాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు.

**మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు**

గతంలో జరిగిన జిల్లాల పునర్విభజనలో అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లాలో, కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపారు. గత పాలకులు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉంది. ఒంగోలుకు దగ్గరగా ఉన్న అద్దంకిని బాపట్లలో, కందుకూరును నెల్లూరులో కలపడం పట్ల నిరసనలు వ్యక్తం చేశారు. అయితే వారి ఆవేదనను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. గత పాలకులు శాస్త్రీయత లేకుండా జిల్లాల విభజన చేశారు. దీనిపై అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్ర బాబు నాయుడు గత ఎన్నికల

మిగతా 6లో



## బీచ్ రోడ్డు పనులకు అనుమతివ్వండి

**కేంద్రమంత్రి సోనోవాల్‌ను కోరిన ఎంపి మాగుంట**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్‌ని మంగళవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాగర్ మాల ప్రాజెక్ట్ కింద రూ. 21.00 కోట్ల అంచనా వ్యయంతో కొత్తపట్నం మండలంలోని గుండమాల నుండి మడనూరు (వయా) కె. పల్లిపాలెం ఈతముక్కల వరకు బీచ్ రోడ్డు నిర్మాణం పనులకు అనుమతి ఇవ్వాలని కోరారు. మాగుంట విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సోనోవాల్ సానుకూలంగా స్పందించారు.




రైల్వే మంత్రిత్వ శాఖ సలహా కమిటీ సమావేశం సందర్భంగా ఢిల్లీలోని పార్లమెంట్ కమిటీ హాలులో భారత రైల్వే శాఖా పనితీరుపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలోకమిటీ సభ్యులు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజల్లో ఉండాలి

**బూత్‌స్థాయి నుంచి క్లస్టర్ ఇన్‌ఛార్జి వరకు సమన్వయంతో పనిచేయాలి**
**ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఆగని ఒంగోలు అభివృద్ధి**
**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**
**ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు దిశానిర్దేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అనునిత్యం ప్రజల్లో ఉండాలి, బూత్ స్థాయి నుండి క్లస్టర్ ఇన్‌చార్జ్ వరకు సమన్వయంతో పని చేస్తూ ఒంగోలు నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. మంగళ వారం ఉదయం ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నగర పరిధిలోని క్లస్టర్, డివిజన్ అధ్యక్షులకు ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాడర్‌కు దామచర్ల దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒంగోలు నగరంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఒంగోలు నగరం సుందరంగా రూపుదిద్దుకుంటుంది. నగర అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచిం చారు. బూత్ స్థాయి నుండి క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల వరకు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ అధ్యక్షులు,



కార్పొరేటర్లు, వార్డు సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో ముందుకెళ్తూ డివిజన్లను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నేతల సమన్వయం లోపిస్తే

మిగతా 6లో

# రూ.5 లక్షలు ప్రకటించిన గొట్టిపాటి హర్ష

**అభినందనలు తెలియజేసిన మంత్రి డాక్టర్ స్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత జట్టు అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ బాలికల అంధుల రెసిడెన్షియల్ విద్యార్థిని పంగి కరుణకుమారికి కిషోర్ గ్రానైట్స్ అధినేత గొట్టిపాటి హర్ష రూ.5 లక్షల ప్రోత్సాహం ప్రకటించినట్టు మంత్రి డాక్టర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో కరుణకుమారి చూపిన ప్రతిభకు ప్రోత్సాహంగా గొట్టిపాటి హర్ష రూ.5 లక్షలు ప్రోత్సాహం ప్రకటించినట్టు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకురావడం అభినందనీయమని, గొట్టిపాటి హర్షకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి స్వామి అన్నారు.




# 'మెప్మా'లో అవినీతిపై విచారణ అధికారిగా జెసి


**కలెక్టర్ రాజాబాబు ఆదేశాలు**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టేందుకు విచారణ అధికారిగా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణను నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మెప్మా పరిధిలో ఒంగోలు నగరంలో నకిలీ స్వయం సహాయక సంఘాలను సృష్టించి కొంత మంది వ్యక్తులు బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయలను కాజేశారు. ఈ భారీ అవినీతిలో మెప్మాలో కింది స్థాయిలో పనిచేసే రిసోర్సు పర్సన్‌ల నుంచి పై స్థాయి అధికారులు, బ్యాంకర్ల పాత్ర కూడా ఉందని మెప్మా ఉన్నతాధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అవినీతి జరిగింది వాస్తవమేనని మెప్మా అధికారులు అంగీకరించిన నేపధ్యంలో ఇటీవల స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఈ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని మున్సిపల్ మంత్రి నారాయణను కలిసి విన్నవించారు. మెప్మాలో జరిగిన మొత్తం అవినీతిని బయటకు తీసి, ఇందులో భాగస్వాములైన వారిని గుర్తించి, చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈక్రమంలో మెప్మాలో జరిగిన అవినీతిపై విచారణ చేసే బాధ్యతను జాయింట్ కలెక్టర్‌కు అప్పగిస్తూ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. త్వరలోనే జాయింట్ కలెక్టర్ మెప్మాలో జరిగిన అవినీతి గురించి విచారించి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం   BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం కుచెల్లపాడు గ్రామానికి చెందిన తాడికొండ వీరరాఘవయ్య మరియు అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామా నికి చెందిన కావూరి సతీష్ లు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాల యానికి పంపించారు. తదుపరి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూపంలోకు చెల్లపాడుకు చెందిన





గ్రామం తాడికొండ వీరరాఘవయ్యకు రూ 3,00,000 లు,ప్యాపర్రు గ్రామంకు చెందినకావూరి సతీష్ కు రూ 2,00,000లు మొత్తం రూ 5,00,000లిలు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని కుటుంబ సభ్యులకు ఎల్ఓసి రూపం లో అంద చేసిన మాజీ మంత్రి,వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు ఆనంద బాబు మంగళవారం అందించారు.



## గురుకుల పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో మంగళవారం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్,ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పర్యటించారు. గ్రామంలో 1.10 కోట్ల రూపాయిలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవంలో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. శిలాఫలకం ఆవిష్కరించి భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. భవనం గదులను ఓ చిన్నారి విద్యార్థిని తో రిబ్బన్ కట్ చేయించి ప్రారంభోత్సవం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ గ్లోరియా, తాసిల్దార్ సలీమా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బాపట్ల మండలం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జెండర్ వివక్షతపై అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: నయి చేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు కార్యక్రమంలో భాగంగా జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా వేటపాలెం మండలం సమైక్య సభ్యులు చేపట్టిన ప్రచార పోస్టర్ ను టీడీపీ క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆవిష్కరించారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా ప్రచారం చేసి అందరికీ అవగాహన కల్పించాలని,సమాజంలో స్త్రీ మరియు పురుషులు సమానత్వానికి జండర్ ఈక్వాలిటీ పాటించాలని తెలియజేసారు.పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో ముందు ఉన్నారని,చట్టసభలో కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్,న్యాయవాది జి. స్నేహ, ఏపీఎంలు మధుసూదన్, కే అంజిబాబు,సిసి బుజ్జి, కవిత, వేణు మరియు వివోఏలు పాల్గొన్నారు.



## బాధితులకు కుంటుంబాలకు ఆర్థిక సాయం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ నే అని చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. మంగళవారం మండలంలోని రాజోలు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు కోల్పోయిన ఈడే ధన శంకర్ కుటుంబ సభ్యులను మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు తాత ఏడుకొండలు పరామర్శించి, 20,000 రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు వెంకటేశ్వర స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నాదులు వెంకటేశ్వరరావు, నీటి సంఘాల డైరెక్టర్ సందులూరి శివ బ్రహ్మం, యాం దూరి రాఘవేంద్ర, కన్నయ్య మాస్టర్ తాతా సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ ఉపాధి కోసం నైపుణ్యాభివృద్ధి సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై జిల్లా సదస్సు స్థానిక బాపట్ల ఎస్ఎంపి అగ్రహారం నందుగల పుచ్చలపల్లి సుందరయ్య మీటింగ్ హాల్ నందు మంగళవారం జరిగింది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్ దాస్ అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి ఆనంద్ సత్య పాల్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి అవకాశాలు సంప్రదాయ రంగాలకు మాత్రమే పరిమితం అయ్యి లేవని,నైపుణ్యాలు పెంచుకుంటే యువత దేశ-విదేశాల్లోనూ మంచి ఉపాధి అవకాశాలు పొందగలరని పిలుపునిచ్చారు. అందుకే ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కోసం అనేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ సుమధురవాణి రెడ్ క్రాస్ ప్రతినిధి నారాయణ బట్టు డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత అలాగే పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థినిలకు అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాల బాపట్ల నందు విద్యార్థినీలకు బాపట్ల ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బాపట్ల క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోకూడదని విద్యార్థిని లకు సూచించారు. జాన్ సాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల మాట మాట ఉపాధ్యాయుల మాటవినాలి తల్లిదండ్రులను గౌరవించాలి. మహిళా ఆపదలో ఉన్నప్పుడు శక్తి యొక్క ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. ఆపద సమయంలో శక్తి ఎంతో ఉపయోగపడుతుందని శక్తి యాప్ ఉంటే మీ వెంట పోలీసు ఉన్నట్టే అని తెలిపారు. మీ ఇంటి వద్ద చుట్టుపక్కల వారు ఎవరైనా గాన్ సాయి అమ్ముతున్నట్టుగాని మీకు తెలిస్తే 1972 కి కాల్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తం గా ఉండాలని మొబైల్స్ లో ఆన్లైన్ గేమ్స్ ఆధారదని అన్నారు. ఈ కార్యక్రమం లో బాపట్ల క్రైమ్ డిఎస్పీ జగదీష్ నాయక్, ప్రిన్సిపాల్ వెంకట పద్మావతి, ఉపాధ్యా యులు,ఈగల్ టీమ్,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కరణం వెంకటేష్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం తోటవారిపాలెం పంచాయతీ వీవర్స్ కాలనీలో మహాలక్ష్మి అమ్మవారి చెట్టు దగ్గర మంగళవారం కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్సార్సీపి చేపట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమం లో చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్ పాల్గొని కోటి సంతకాల పోస్టర్ ను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో కరణం వెంకటేష్ పాల్గొ న్నారు. ప్రజల నుండి సంతకాలను సేకరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వ హించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.



## పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

చీరాల మేజర్‌న్యూస్: చీరాల మండలం దేవాం గపురి లోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం బట్ట మోహన్ రావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. బట్ట సుగుణ ఆర్థిక సహాయంతో 70 మంది పేదలకు అన్నదానం చేసి, సబ్బులను అందజేసారు.ఈ సందర్భంగా అమెరికా ఎన్నారై బట్ట తులసి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారని వారికి వారికి దేవుని ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు, సభ్యులుగుత్తి పరంజ్యోతి, రోహిణి కుమార్ పేదలు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో ప్రవేశం ఉండేలా ప్రోత్సహించాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాలలో ప్రవేశము ఉండేలా వారిని ప్రోత్సహించాలని ఎంపీడీవో నగ్రా నాగలక్ష్మి తెలియజేశారు. మంగళవారం నిజాంపట్నంలోని సమైక్య కార్యాలయంలో ఏపియం డి. మస్తాన్ రావు అధ్యక్షతన నిర్వహించిన జెండర్ ఆధారిత హింస, వివక్ష మరియు మహిళా ఆర్థిక సాధికారతపై మండల సమైక్య ఈసీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు అసమానతలు హింస విరక్షతపై అవగాహన పెంచుకోవాలన్నారు. కుటుంబంలో, సమాజంలో మహిళలను ఆర్థిక సహకారదారులుగా గుర్తించి సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా జెండర్ పై ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ ఆర్ డబ్ల్యూ ఎస్ అనంతరాజులు, ఎంఈఓలు ఆర్ .శోభాచంద్, జి. శేషగోపాలం, ఐసిడిఎస్ సూపర్వైజర్, మహిళా కానిస్టేబుల్, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రసాదరెడ్డిని పరామర్శించిన వైవి భద్రారెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాద్ రెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.మంగళవారం అద్దంకి మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షుడు వైవిభద్రారెడ్డి ఉప్పుమాగులూరు లోని ప్రసాదరెడ్డి గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఆయన వెంట,బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఈద శ్రీనివాసరెడ్డి,వైకాపా నాయకులు గడ్డం సుబ్బారెడ్డి,స్థానిక నేతలు ఉన్నారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభను జయప్రదం చేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో నేడు జరపనున్న రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభను జయప్రదం చేయాలని నిర్వహణ కమిటీ చైర్మన్ అందే శ్యామ్ మంగళవారం కోరారు. సభను పట్టణంలోని అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి వత్తులుగా విముక్త చిరుతల కక్షి (వి.కె.సి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జే విద్యాసాగర్ పాల్గొంటారని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రైతన్న సమస్యల పరిష్కరించడమే 'రైతన్న మీకోసం'



పొదిలి, మేజర్‌న్యూస్: రైతన్నల సమస్యలను తక్షణమే పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం ప్రతిష్టాత్మంగా చేపట్టిందని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లవరం,జువ్వలేరు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీనాయక్, మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఉద్యాన వన అధికారిని ధనలక్ష్మి , మల్లవరం, కుంచేపల్లి, ఈగలపాడు పాములుపాడు గ్రామాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపిన నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు సాగు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయం తదితర అంశాల గురించి తెలియజేశారు. అలాగే చిరు ధాన్యాలు సాగును కూడా రైతులు సాగు చేయాలని, రసాయని ఎరువులు వాడకాన్ని కూడా తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని రైతులందరూ చేపట్టాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రానున్న 5ఏళ్లలో రైతులను రాజులుగా మార్చేలాగా కూటమి ప్రభుత్వం ఖరాచరణ చేస్తుందన్నారు. రైతులు ఈ కార్యక్ర మాన్ని సద్విని చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఏడున్నర కేజీల వెండి గంగాళములు బహుకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చీమకుర్తి పట్టణానికి చెందిన ఏ.ఎం.సి. మాజీ చైర్మన్ డాక్టర్. మారం వెంకారెడ్డి ధర్మపత్ని పిచ్చమ్మ మరియు కుటుంబ సభ్యుల చేతుల మీదగా శ్రీ కనక దుర్గా అమ్మవారికి 71/2 కేజీల వెండి తో తయారు చేసిన "ప్రసాద గంగాళం" మరియు నిత్య ప్రసాద నివేదన పాత్రలనులి" దేవస్థాన అధికారులకు అందజేశారు. కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి నాయక్ ఆలయంలో మారం వెంకారెడ్డి దంపతులకు కనకదుర్గ మల్లేశ్వరస్వామి జ్ఞాపికను, అమ్మవారి ప్రసాదంను అందజేశారు.

# నేడు రాజ్యాంగ దినోత్సవ సభను జయప్రదం చేయండి

## జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పిలుపు

ఒంగోలు,మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు లోని ఆచార్య రంగా భవన్లో నేడు మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ సభను జయప్రదం చేయాలని రైతుబంధు పురస్కార గ్రహీత, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చుండూరి రంగారావు మాట్లాడుతూ రాజ్యాంగం గురించి ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, కేఎన్‌పిఎస్ జిల్లా నాయకులు ఎం. జార్జ్, డి. అంకయ్య, ఐఎన్‌పి నాయకులు దాసరి సుందరం, యెట్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.




# టిడిపి మండల వాణిజ్య విభాగం అధ్యక్షులుగా దంతులూరి



పొదిలి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మండల వాణిజ్య విభాగం అధ్యక్షులుగా దంతులూరి వెంకటరావు నియమితులయ్యారు. ఆ మేరకు ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సహకారంతో మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేస్తారని చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో మండల వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మండల, పట్టణ టిడిపి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాస్టర్లకు నూతన దుస్తులు పంపిణీ చేసిన డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: క్రిస్టియన్ పాలెం పరిధిలోగల బేతేలు ప్రార్థనా మందిరంలో సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకుని శ్రీఅభయసేవ ఫౌండే షన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు తన యుడు మద్దాళి పవన్ కుమార్ జ్ఞాప కార్థం పాస్టర్లకు దుస్తులు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని బేతేలు ప్రార్థన మందిరం సంఘ కాపరి పాటిబండ్ల కోటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది. డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ తన కొడుకు మద్దాళి పవన్‌కుమార్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్స రము సెమీక్రిస్మస్ రోజు ఆనవాయితీగా పాస్టర్లుకు దుస్తులు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బేతేలు ప్రార్థన మందిరం పాస్టర్ పాటిబండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ మద్దాలి మాధవ రావు చేసిన సేవలను కొనియాడుతూ వారి కుటుంబానికి ఆ ఏసుప్రభు యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థనలు చేసి డాక్టర్ మద్దాళి మాధవరావును పాస్టర్లు అందరూ కలిసి పూలమాలు, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముప్వ వారిపాలెం పాస్టర్ జడ దేవిడ్, అయ్యప్ప రాజుపాలెం పాస్టర్ చింతగుంట్ల కృపానందం, సిద్ధా నగర్ పాస్టర్ తన్నీరు ఇస్సాక్, పాస్టర్ చిన్న, మరియు ఆలూరి చిరంజీవి, పాటిబండ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐగా పదోన్నతి పొందిన ఇద్దరు ఏఎస్ఐలకు కెవిఆర్ ఘన సన్మానం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు సిహెచ్ రాము, ఎన్. కోటేశ్వరరావు ఏఎస్ఐలకు గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి ఎస్ఐలుగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు టౌన్‌లోని స్టార్ లైట్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ కెవిఆర్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన సబ్ ఇన్స్పెక్టర్లకు, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రాంప్రసాద్, మార్గదర్శి మేనేజర్ నాగేశ్వరావు, ప్యారడైజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అధిపతి పరిమి వెంకటరావు, సోని సుబ్రహ్మణ్యం, ప్యారడైజ్ నాగేశ్వరావు, తేజ డైరీ ఎండి గురు వీర్, అకాడమీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చండి

## సొసైటీ వద్ద గ్రామస్థుల ఆందోళన



నాగుల్పులపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఒంగోలు-చీరాల దారిలోని వాణిజ్య సముదాయాల ముందు ఉన్న ఆక్రమణలు తొలగించాలని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ భవనం ఎదురు షెడ్డు వేయడం, మరో వాణిజ్య సముదాయం ముందు మరో వ్యక్తి తాటాకు పందిరి ఏర్పాటు చేయడంపై గ్రామస్థులు సొసైటీ భవనం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్ కాట్రగడ్డ చంద్రబాబు స్పందిస్తూ ప్రజాప్రయోజనార్థం సొసైటీ ఆధ్వర్యంలో పురుగుమందుల దుకాణం నిర్వహిస్తున్నామన్నారు. ఆక్రమణలు ఏమైనా ఉంటే రహదారి వెంబడి అన్ని తొలగించాలని దానికి తాను సహకరిస్తానన్నారు. దీనిపై గ్రామస్థులు పంచాయతీ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకొందామని తీర్మానించుకున్నారు. అక్కడి నుంచి గ్రామస్తులు వెళ్ళిపోయారు.

# 'డప్పు'కు జాతీయ గుర్తింపు కావాలి

## ఏపీడీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: డప్పు కళాకారుల సంఘం ప్రకాశం జిల్లా 2వ మహాసభలు ఒంగోలు నగరంలో సంఘం జిల్లా అధ్యక్షులు సూరి అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరిస్తావని గుర్తింపు కార్డులు త్వరితగతిన మంజూరయ్యేల చర్యలు చేపడతామని, రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఒంగోలు 2వ పట్టణ సీఐ మేడా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో అంతరించిపోతున్న కలలను బ్రతికించడంలో డికెఎస్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, టి. రామారావు, నాయకులు కత్తి యోబు, వివిధ మండలాల నుండి హాజరైన డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో నాసా కిట్స్ పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక భాగ్యనగర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో నాసా కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు టీషర్ట్స్, బుక్,పెన్స్ బహుమతులుగా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాళ్లూరు మండల తహశీల్దార్ బి.వి రమణరావు నాసా కిట్స్ పంపిణీ చేశారు. నాసా వల్ల విద్యార్థులు స్పేస్‌కు సంబంధించిన విషయాలు వాటి ఉపయోగాలను తెలుసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆర్.ఐ అనిల్, స్కూల్ ప్రిన్సిపల్ పావని, డీన్, శివ, ఇంచార్జి ఆమని, ఫిజికల్ సైన్స్ హెచ్.ఓ.డి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పడిపూజకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన గ్రామస్తులు

వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయతీ కొత్తపాలెం గ్రామంలోని అయ్యప్ప స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. డిసెంబర్ 2వ తేదీ నిర్వహించనున్న అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్ర మానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామస్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## సెయింట్ ఆన్స్ అధ్యాపకునికి జాతీయ అవార్డు

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ టి. గోపాల రావు జాతీయ స్థాయి అవార్డు సాధించారు. న్యూఢిల్లీలోని ఆల్ఫా ఇంటర్‌నేషనల్ పబ్లికేషన్స్ సంస్థ ఇటీవల ప్రకటించిన జాతీయ అవార్డు పొందిన వారిలో ఆయనకు చోటు దక్కింది. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ గోపాలరావు డిస్టింగిష్డ్ ప్రొఫెసర్ అవార్డు, అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులను అందుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ చావలి లక్ష్మితులసి, మొదటి సంవత్సరం ఇన్‌చార్జి ఎస్. అమరనాథ్‌బాబు, అధ్యాపక సిబ్బంది ఆయనను అభినందించారు.



## హేమర్‌త్రోలో పూజితకు కాంస్యం

వేటపాలెం మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వినుకొండలో ఈ నెల 24, 25 తేదీల్లో జరిగిన అండర్-17 బాల, బాలికల రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అబ్బు పూజిత హేమర్ త్రోలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి పూజితను అభినందించారు. కోచ్‌గా వ్యవహరించిన పిఈటి తోట వెంకటేశ్వరరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చీరాల డివిజన్ కోఆర్డినేటర్ కర్ణ నాగేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, శంఖం లలితా పరమేశ్వరి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూజితకు అభినందనలు తెలిపారు.

# వల్లభాయ్ పటేల్ నిర్ణయాలు యువతకు ప్రేరణ: ఎంపి తెన్నేటి

నగరం, మేజర్‌న్యూస్ : ఉక్కు మనిషిగా చరిత్రకెక్కిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహతోపేత నిర్ణయాలే దేశాన్ని ఐక్యం చేశాయని, దేశ తొలి హోంశాఖా మంత్రిగా 565 సంస్థానాలను విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, గుంటూరు మై భారత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ ఎట్ 150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా ఏర్పాటు చేసిన



సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ త్యాగం, కర్తవ్య నిబద్ధత, ధృఢ సంకల్పం యువతకు ప్రేరణ కావాలన్నారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తొలుత లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, ఎంపి కృష్ణప్రసాద్ ర్యాలీని ప్రారంభించారు. ఆత్మ నిర్బర్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. యూనిటీ మార్చ్‌లో ప్లకార్డులతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌వికె ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, రేపల్లె నియోజక వర్గ జనసేన పార్టీ పిఓసి మత్తి భాస్కరరావు, డిఈఓ పి. అనంత్‌కశ్యప్, మేరా యువ భారత్ జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి, మం డల తహశీల్దారు జి. నాంచారయ్య, విఆర్‌ఓ జి. శ్యామ్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి





కనిగిరి, మేజర్‌న్యూస్: రైతును రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. కనిగిరి మండలం లింగారెడ్డిపల్లిలో మంగళవారం రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అధిక లాభాలు వచ్చే పంటలపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై పట్టు సాధించాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కొత్తరకాల విత్తనాల వినియోగంపై వ్యవసాయాధికారులు రైతులకు వివరించారు. కార్య క్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు ,ఏడీఏ షేక్ జైనులాబ్ధిన్ అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గుర్రం మురళీమోహన్‌ను అభినందించిన రాష్ట్ర మంత్రి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రాజధానీ లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రం మురళీమోహన్ ను సత్కరించారు. ప్రజాస్వామ్య విలువలు,విద్యార్థులలో పెంపొందించాలని ఉద్దేశంతో చట్టసభలు ఎలా పనిచేస్తాయి శాసనసభల్లో చట్టాలు ఎలా రూపొందిస్తారు?జీరో హౌర్,ప్రశ్న గంట ను ఎలా నిర్వహిస్తారు? విద్యార్థులచే నిర్వహిస్తున్న మాక్ అసెంబ్లీ కు మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరిస్తున్న గుర్రం మురళీమోహన్ ను రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ మంగళవారం అభినందించారు.





# యాంటీబయాటిక్స్ వాడకం తగ్గించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: యాంటీబయటిక్ అధికంగా వాడడం వల్ల మనుషుల్లో పశువుల్లో ఆక్వా రంగంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని కృష్ణా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ సురేష్ బాబు సూచించారు మంగళవారం ఆంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏ ఏం ఆర్) ప్రతి సంవత్సరం నవంబర్ 18 నుండి 24 వరకు జరుపుకునే వార్షిక ప్రపంచ ప్రచారంలో భాగంగా లంకెవానిదిబ్బ గ్రామంలోని కమ్యూనిటీ హాలులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ సురేష్ మాట్లాడుతూ యాంటీబయోటిక్ అధికంగా వాడటం వల్ల పండించిన పంటను ఇతర దేశాల వారు కొనుగోలు చేయడం కష్టతరంగా ఉంటుందని అంతేకాకుండా అవి తినడం వల్ల మనకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని యాంటీబయటిక్ వాడకండి ప్రతి ఒక్కరు తగ్గించి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఆక్వా రంగంలో యాంటీబయటిక్ వాడకం తగ్గించి అధికారులు సూచన మేరకు పంటను సాగు చేయాలని కోరారు పశువులలో కూడా యాంటీబయటిక్ అధికంగా వాడటం వల్ల అవి ఆరోగ్యంగా దెబ్బతిని అవి మనకు అందించే పాలు హానికరంగా మారుతాయి అన్నారు. మనుషుల్లో యాంటీబయటిక్ అధికంగా వాడటం వల్ల అవయవాలు త్వరగా దెబ్బతింటాయని వీటిని గుర్తించి యాంట ీబయటిక్ తగ్గించాలని కోరారు. ఆంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏ ఏం ఆర్) ప్రమాదంపై అవగాహన కల్పించడంతోపాటు దాని వ్యాప్తిని నివారించడానికి ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం ఈ ప్రచారం యొక్క ఉద్దేశ్యం ఇప్పుడే చర్య తీసుకోండి మన వర్తమానాన్ని రక్షించుకోండి, భవిష్యత్తును సురక్షితం చేసుకోండి అనే థీమ్‌తో, మెరైన్ ప్రాజెక్టు ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ అక్వాకల్చర్ తీరప్రాంత రాష్ట్రాల్లో ఎన్ ఎ సి ఎస్ ఏ సొసైటీ రొయ్యల సాగు రైతుల్లో ఏ ఎం ఆర్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికి మంచి అక్వాకల్చర్ నిర్వహణ పద్ధతులను అమలు చేయడానికి పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ ఎస్.కె.కౌసర్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎ. ప్రవీణ్ కుమార్, వి.ఎ.ఎస్, ఎన్.పి. చంద్రశేఖర్ జె. కిరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పార్క్‌ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని 23వ వార్డు వివేకానంద కాలనీలో మంగళవారం నూతనంగా ఆధునికరించబడిన బాపట్ల పురపాలక సంఘం వివేకానంద కాలనీ మున్సిపల్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.పితెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని పార్క్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రేయ, వార్డు ప్రెసిడెంట్ ధర్మేందర్ రెడ్డి మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీఓగా పద్మావతి



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం డిప్యూటీ ఎంపీడీఓ గా డి పద్మావతి బాధ్యతలు చేపట్టారు. పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న పద్మావతి గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొంది కర్లపాలెం వచ్చి బాధ్యతలు చేపట్టారు. పద్మావతి గతంలో కర్లపాలెం ,ఎట్రావారిపాలెం, నల్లమోతు వారి పాలెం గ్రామాల పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహించారు.

## డిప్యూటీ ఎంపీడీఓగా సునీత



మండల కేంద్రం కర్లపాలెం కార్య దర్శిగా పనిచేస్తున్న సునీత డిప్యూటీ ఎంపీ డీఓ గా పదోన్నతి పొందారు.యద్దనపూడి మండలంకు గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీఓ గా వెళ్లారు.పదోన్నతి పొందిన సునీత కు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## బెల్ట్ షాపుపై దాడి - ఒకరు అరెస్టు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లాపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై అద్దంకి ఎక్సైజ్ ఎస్సై హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మేదర ముత్యాలను అదుపులోకి తీసు కుని ఆయన వద్ద నుండి పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి అద్దంకి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



### వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో పురోగతిపై ఆయన సమీక్షించారు. ఇందులో సచివాలయ ఉద్యోగులు కూడా ఉన్నందున ఇతర కార్యక్రమాల పేరుతో ఎస్.ఐ.ఆర్. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. ఎస్.ఐ.ఆర్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2002 నాటి జాబితాతో సరిపోల్చుతూ మ్యాపింగ్ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా పర్యవేక్షించాలని జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావులకు ఆయన చెప్పారు.




## మహిళల అక్షరాస్యతోనే దేశాభివృద్ధి: సివిల్ జడ్జి నిఖిత

దర్శి,మేజర్‌న్యూస్: మహిళా అక్షర విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం మొత్తం విద్యావంతులవుతారని దీంతో దేశ అభివృద్ధికి దోహదపడుతుందని జూనియర్ సివిల్ జడ్జి కే.నిఖిత అన్నారు. దర్శిలోని బిసి బాలికల హాస్టల్‌లో మంగళవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్జి నికిత మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అందుకోసమే గ్రామాల్లో సైతం న్యాయ అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిని ఉపయోగించుకొని చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి.మనోహరమ్మ, ఎం.సుబ్బారెడ్డి, హాస్టల్ వార్డెన్ వనజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిగండ్ల మండల బూత్‌ల పరిశీలకులుగా గునుపూడి

పొదిలి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం బూత్ నెంబర్ 31,34, 38, 43ల పరిశీలకులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ నియమితులయ్యారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ మెజార్టీ తక్కువ వచ్చిన బూతులకు పరిశీల కులుగా గునుపూడి భాస్కర్‌ను నియమించారు. ఈసందర్భంగా గునుపూడి భాస్కర్ కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బోకే అందించి సత్కరించారు.



కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగురైతు అధ్యక్షులు కేసరి రమణా రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ విశ్వనాధుని చిరంజీవి, కనిగిరి పట్టణ ఉపాధ్యక్షుడు కొలిపర్తి మారుతి, టిడిపి నాయకులు చెన్న సుబ్రమణ్యం, కొలిపర్తి రత్నం, పొదిలి పట్టణ మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, యూనిట్ కన్వీనర్ కారంశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన జిలాని

పొదిలి, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మంగళవారం మాజీ ఉపసర్పంచ్ జిలాని భాష మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పూల బొకే అందించి ఘనంగా సత్కరించారు.






## దేశ నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశ నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు ఎనలేనివని మై భారత్ ప్రకాశం జిల్లా యువజన అధికారి మహేందర్ రెడ్డి కొనియాడారు. మై భారత్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత ర్యాలీలో భాగంగా జిల్లాస్థాయి యూనిటీ మార్చి కార్యక్రమాన్ని నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి 3 కిలోమీటర్ల మేర విద్యార్థులతో జాతీయ జెండాలతో యూనిటీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్పందన హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జెడ్పి సీఈవో చిరంజీవి, స్టేప్ సీఈవో శ్రీమన్నారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్ తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైభారత్ జిల్లా యువజన అధికారి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో అద్భుత పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తూ, యువతలో ఐక్యత, ధైర్యం, కర్తవ్య భావం పెంపొందించడమే ఈయూనిటీ ర్యాలీ ప్రధానలక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయపడి అజయ్, యూనిటీ మార్చి కమిటీ సభ్యులు రాజేష్ వర్మ, ఈగల్ సెల్ కమిటీ మెంబర్స్ ఎస్ఎస్ఎన్ కళాశాల, ఎకేవీకే, పలు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మై భారత్ ఇవి నాగరాజు, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి యోగా పోటీలు

పంగులూరు, మేజర్‌న్యూస్: గత మూడు రోజులుగా మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు మంగళవారంతో ముగిశాయి. అండర్–14,అండర్–17, అండర్–19 విభాగాలలో బాల బాలికలకు ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుండి 450లకు పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. బాలురకు చందలూరు హైస్కూల్లోనే వసతి సౌకర్యాలు కల్పించి, బాలికలకు గ్రామస్తులు వారి ఇళ్ళలోనే వసతి సౌకర్యాలు కల్పించి ప్రోత్సహించారు. ఆది, సోమవారాల్లో అండర్ –14, అండర్–17, విభాగాల్లోని బాల బాలికలకు పోటీలు జరగగానే, మంగళవారం అండర్–19 విభాగంలో బాల బాలికలకు పోటీలు జరిగాయి. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ అధ్యక్షతన బహుమతి ప్రధానం జరిగింది.

**విజేతల వివరాలు...**

అండర్–19 ఆర్టిస్టిక్ యోగ ఫైర్ బాలికల విభాగంలో విశాఖపట్నంకి చెందిన పి.రమా సాహితి, పి.లక్ష్మీసాహిత్యలు మొదటి స్థానం సాధించారు. ప్రకాశం జిల్లాకు చెందిన వై. ముకుంద శరణ్య, వై.తమీరున్ లు రెండవ స్థానం, ఈస్ట్ గోదావరి చెందిన ఎన్.శరణ్య, ఎం హిమశ్రీలు





మూడో బహుమతి సాధించారు. అండర్–19 ఆర్కిస్టిక్ యోగ సింగిల్ బాలికల విభాగంలో విశాఖపట్నంకి చెందిన ధనలక్ష్మి మొదటి స్థానం, చిత్తూరుకు చెందిన దీపిక రెండవ స్థానం, విజయనగరంకు చెందిన శ్రావణి మూడవ స్థానాలు సాధించారు. అండర్–19 రిథమిక యోగ ఫైర్ బాలికల విభాగంలో విశాఖపట్నం కు చెందిన కే.హారిక, బి.సంధ్య, మొదటి స్థానం సాధించగా, ఈస్ట్ గోదావరికి చెందిన పిడి తనుశ్రీ, జి ఆర్ సౌజన్య రెండవ స్తానాన్ని సాధించారు. వెస్ట్ గోదావరికి చెందిన ఎస్ ఎల్.ప్రసన్న, ఎల్. మనూజలు మూడవ స్థానాన్ని గెలుచుకున్నారు. అండర్–19 ట్రెడిషనల్ యోగ బాలుర విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన ఏ.మనోహర్ మొదటి స్థానం, చిత్తూరు జిల్లాకు చెందిన లలిత్ కుమార్ రెండవ స్థానం, అనంతపురం జిల్లాకు చెందిన ఎం. అశోక్ కుమార్ తృతీయ స్థానం సాధించారు. అండర్ –19 రిదమిక్ యోగ ఫైర్ బాలుర విభాగంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన టి. సంపత్ కుమార్, ఎస్ .సూర్య హర్ష కుమార్ మొదటి స్థానం సాధించగా, అనంత పురం జిల్లాకు చెందిన వి. రామ్ చరణ్, పి .తరుణ్ కుమార్‌లు ద్వితీయస్థానం, కర్నూలు జిల్లాకు చెందిన పి.చరణ్, షేక్ సాహెల్‌లు తృతీయ స్థానాన్ని పొందారు. అండర్ –19 ఆర్టిస్టిక్ యోగ ఫైర్ బాలుర విభాగంలో విశాఖపట్నం కి చెందిన కార్తీక్,వి. శివానంద్‌లు మొదటి స్థానాన్ని సాధించగా, అనంతపురం జిల్లాకు చెందిన గౌతమ్ గౌడ్, రఘులు రెండవ స్థానాన్ని సాధించారు. మూడవస్థానాన్ని కర్నూలు జిల్లాకు చెందిన ఎం .రెడ్డి, నాయక్‌లు సాధించారు.

## ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ : ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కిష్టంపల్లి గ్రామంలో చింతల చెరువు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రైతన్న మీకోసం ప్రోగ్రాం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ డబ్బులు పడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్వహించడం జరిగిందని రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు సూత్రాలతో వ్యవసాయం చేయమని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్ర్యమంలో యూనిటీ ఇన్చార్జి దేవి రెడ్డి రాజారెడ్డి, మండల కార్యనిర్వాహ కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతి రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, కిష్టం పల్లి మాజీసర్పంచ్ సూరపురెడ్డి రామలింగారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఏ.సుబ్బలక్ష్మి, సోసైటీ డైరెక్టర్ వేశపోగు రాజేష్, కుటగాండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఎండ్లూరి అశోక్, అగ్రికల్చర్ ఎఒ, సచివాలయం సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# అంజనపురంకాలనీలో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

## తహసిల్దార్‌కు ఎస్సీ పాలెం యువకుల వినతి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని అంజనపురం కాలనీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉంది. కాలనీలో నివసిస్తున్న ఎస్సీ వాసులు సరైన విద్యుత్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎస్సీ పాలెం యువకులు సోమవారం మండల తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం కాలనీలో కరెంట్ లేక సుమారు 12 కుటుంబాలు విద్యుత్ లేక చీకటిలో జీవనం కొనసాగిస్తున్నాయని వారు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా అందుబాటులోకి రావడానికి కనీసం 7కరెంట్ స్తంభాలు అవసర మని, కాలనీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. రాత్రివేళ భద్రతా సమస్యలు, విద్యార్థుల చదువులో అంతరాయం, అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు వంటి సమస్యలు విద్యుత్ స్తంభాల లేమితో పెరుగుతున్నాయని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన తహశీల్దార్ వెంటనే విద్యుత్ అధికారులకు ఈ సమాచారం తెలియజేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. కాలనీవాసులు తమ అభ్యర్థనపై అధికారులు త్వరితగతిన స్పందిస్తారని ఆశిస్తున్నారు.



# మానేపల్లిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని టీడీపీ క్రిష్టియన్ నాయకుడు డీలర్ మరియదాసు ఆధ్వర్యంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మరియదాసు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# టిడిపి మండల వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా సుబ్బారావు




పొదిలి, మేజర్‌న్యూస్ :టిడిపి మండల వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా ఏటూరి సుబ్బారావు నియమితులయ్యారు. ఆమేరకు ఆయన నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేస్తా అన్నారు. తనపై ఎంతో నమ్మ కంతో వాణిజ్య విభాగం ఉపాధ్యక్ష పదవి అప్పగించిన మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తో పాటు, తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మండల, పట్టణ టిడిపి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సియం చంద్రబాబుకి కృష్ణారావు కృతజ్ఞతలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజా ఉద్యమాల కృషితోనే మార్కాపురం జిల్లాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం లో జిల్లా సాధన కోసం ఉద్యమాలు చేపట్టిన విషయం విధితమే. అందుకు గాను మార్కాపురం జిల్లా పోరాట కమిటీ కన్వీనర్ పీవీ కృష్ణారావు కో కన్వీనర్ కంభం వెంకటరమణ వీరు చేసిన ఉద్యమాలు ఒకటి కాదు రెండు కాదు. అలనాడు జిల్లా కావాలంటూ వివిధ రకాల వేషధారణతో, సగం తలనీలాలు తీసేసి అరగుండుతో నిరసన, మంత్రి ఇల్లు ముట్టడించడం పొర్లుదండాలతో చెన్నకేశవ స్వామి వేడుకోవడం రోడ్లపైనే వంటావార్పు చేయడం వంటి కృషితోనే కూటమి ప్రభుత్వం గుర్తించి ఎట్టకేలకు మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి పివి కృష్ణారావు, కంభం వెంకటరమణారావులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐను కలిసిన హైకోర్టు న్యాయవాది



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్ఐ యం.వెంకటేశ్వరనాయక్‌ను హైకోర్టు న్యాయవాది గూడూరివినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక పోలీసుస్టేషనులో యస్ఐను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలో శాంతిభద్రతల నిర్వాహణ సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్లు అదేవిధంగా వివాదాలకు తావులేకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని యస్ఐను కోరారు. ఈ కార్యక్రమంలో యస్ఐను కలిసిన వారిలో వినోద్ కుమార్, జి.సదానందం, పి.యేసురత్నం తదితరులు ఉన్నారు.

# కత్తితో దాడి చేసిన నిందితుడి అరెస్ట్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద మంతనాల చెంచు గిరిజన గ్రామంలో ఆర్తి అంకన్న భార్యకు మందు తాపిన సంఘటనలో ఆర్తి అంకన్న, ఆర్తి నాగన్నకు ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలోఆర్తి నాగన్న ఆవేశముతో తన వద్ద ఉన్నకత్తితో ఆర్తి అంకన్న గుండెపై పొడవడంతో అంకన్న బంధువులు దోర్నాల ప్రభుత్వ వైశాల్యం తరలించగా వైద్యాధికారి మృతి చెందాడని చెప్పారు. అంకన్న తండ్రి రామారావు దోర్నాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు దోర్నాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆర్తి అంకన్న తండ్రి రామారావు, 23 సం. చెంచు కులం, పెద్ద మంతనాల గ్రామము, దోర్నాల మండలం. అరెస్ట్ కాబడిన ముద్దాయి ఆర్తి నాగన్న తండ్రి పెద్దన్న ఏ చిన్న అంకన్న ఏ చిన్న అంకుల్, వయస్సు 20 సంవత్సరాలు, చెంచు కులము, పెదమంతనాల గ్రామము, దోర్నాల మండలం దోర్నాల మండలం పెద్ద మంతనాల గ్రామానికి చెందిన మృతుడు,తన తల్లి దండ్రులతో కలిసి అడవి కర్రలు అమ్ముకొని జీవనం చేస్తున్నట్లు, మృతునికి సుమారు ఒక సంవత్సరం క్రితం యర్రగొండపాలెం గ్రామానికి చెందిన దేవమ్మతో వివాహం అయ్యి, ఒక నెల వయస్సు కలిగిన మగ పిల్లవాడు సంతానం కలదు. ఈ క్రమంలో ది. 20.11.2025న అర్ధ రాత్రి సమయంలో మృతుడు, తన తల్లిదండ్రులతో కలసి అడవి కర్రలు అమ్ముకోవడానికి పెద్దఆరవీడు మండలం కుంట గ్రామానికి వెళ్ళి, అడవి కర్రలు అమ్ముకొని తిరిగి మధ్యాహ్నం సుమారు 03.00 గంటలకు ఇంటికి రాగా, మృతిని భార్య దేవమ్మ మద్యం తాగి ఉండగా, మృతుడు తన భార్యతో మద్యం ఎందుకు తాగావు? నీకు మద్యం ఎవరు ఇచ్చారని అడుగగా,బంధువు అయిన ముద్దాయి ఆర్తి నాగన్న తనకు మద్యం ఇచ్చినాదని చెప్పగా, మృతుడు తన కుటుంబ సభ్యులతో కలసి ముద్దాయి వద్దకు వెళ్ళి, తన భార్యకు మద్యం ఎందుకు ఇచ్చినావని అడుగగా,ముద్దాయి కోపంతో మృతుడితో గొడవ పెట్టుకొని,తన వద్ద దాచుకొన్న కత్తితో మృతుడిపై దాడి చేసి, మృతుడిని గుండెలమీద పొడవగా, బలమైన రక్త గాయం వలన చనిపోయినట్లుగా ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు పై తెలిపిన కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేసి ఈ రోజు పై తెలిపిన ముద్దాయిని, సాయంత్రం 18.30 గంటలకు బోడే నాయక్ తండా అడ్డ రోడ్డు వద్ద, మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేయడమైనదని ఎర్రగొండపాలెం సిఐ కె.అజయ్ కుమార్ తెలిపారు. దోర్నాల ఎస్ఐ వి.మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ వరంలో 'రైతన్న మీ కోసం'



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరిక్సన్ బాబు సూచనల మేరకు ఐటీ వరం గ్రామంలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొట్ల గోవిందు, ముటుకుల సొసైటీ చైర్మన్ పావులూరి యోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రభుత్వ లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, పంటల అభివృద్ధి చర్యలు, అన్నదాతలకు చేరనున్న లబ్ధి గురించి వివరించారు. అనంతరం అన్నదాత సుఖీభవ వంటి రైతు సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల అధ్యక్షులు పొట్ల గోవిందు మాట్లాడుతూ రాబోయే నాలుగు సంవత్సరాల్లో ప్రతి రైతు రాజు లా బతికే పరిస్థితులను సృష్టించడం కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలగంటున్న స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా రాష్ట్ర అభివృద్ధిని ముందుకు నడిపేందుకు కూటమి కృషి చేస్తోంది. 2047 నాటికి రైతు తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రాంత రైతులు ఈ కార్యక్రమానికి మంచి స్పందన తెలిపి, తమ సమస్యలను నాయకులకు తెలియపరిచారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలు గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం అవుతాయని నేతలు నమ్మకం వ్యక్తం చేశారు.

# మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు: ఎస్.టి.ఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటిగుండ్ల గ్రామంలో దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రైతన్న మీకోసం ప్రోగ్రాం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ ప్రోగ్రామ్ మంగళవారం నిర్వహించారు ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మహిళల పక్షపాతి మన చంద్రబాబు నాయుడు మహిళల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి కుటుంబానికి యజమానిని చేసిన ఘనత మన ముఖ్యమంత్రి తెలియజేశారు. యోజన డబ్బులు రైతులు ఖాతాల్లో పడిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి పొంస్పెట్ అందజేసి రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు సూత్రాలతో వ్యవసాయం చేయమని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి కందుల వెంకట సుబ్బారెడ్డి, యూనిట్ ఇన్చార్జి దేవి రెడ్డి రాజారెడ్డి, మండల కందుల వెంకట సుబ్బారెడ్డి, కార్యనిర్వాహ కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతి రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఏ.సుబ్బలక్ష్మి, సొసైటీ డైరెక్టర్ వేశ పోగు రాజేష్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఎండ్లూరి అశోక్, గ్రామ తెలుగుదేశం నాయకులు శ్యామల పుల్లారెడ్డి తిరుపతిరెడ్డి గాయం కృష్ణారెడ్డి, అగ్రికల్చర్, సచి వాలయం సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరిగి పోజింగ్ ప్రోజిని చేయాలి: ఈఆర్ఓ

దర్శి, మేజర్‌న్యూస్: ఓటర్లను మ్యాపింగ్ నకు సంబందించి ప్రతి బి.ఎల్.ఓలు ఇంటింటికి తిరగి ప్రోజిని(సంతానం)మ్యాపింగ్ చేయాలని దర్శి ఈఆర్ఓ యస్.జాన్సన్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నము 3 గంటలకు దర్శి తహశీల్దారు కార్యాలయం నందు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులతో నియోజకవర్గ స్తాయిలో పొలిటికల్ పార్టీ మీటింగ్ నిర్వహించారు. 2002 నందు ఓటు హక్కు కలిగిన వారి యొక్క సంతానం 2025 నందు ఉన్నచో, వారిని



విచారించి ప్రోజిని మ్యాపించేయవలెనని, ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. దర్శి తహశీల్దారు యమ్ శ్రావణ కుమార్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ జరుగు చున్నందున బియల్వోలు జాగ్రత్త గా పరిశీలించి, ఎలాంటి తప్పులు జరగకుండా, ప్రోజిని మ్యాపింగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముండ్లమూరు, తాళ్ళూరు, దొనకొండ, కురిచేడు తహ శీల్దార్లు, ఎన్నికల డిప్యూటి తహశీల్దారు టి.దేవప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస ప్రసాద్, అఫ్రోజ్, అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## అధికారులతో ఎమ్మెల్యే టెలీకాన్ఫరెన్స్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, హౌసింగ్ సిబ్బంది, ఈఈ హౌసింగ్ మరియు పీడీ హౌసింగ్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో పి ఎం ఏ వై (గ్రామీణం) సర్వే పురోగతిపై సమీక్షిస్తూ, సర్వే పనిలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని నివాసహీన పేద కుటుంబాలు తప్పనిసరిగా సర్వేలో చేర్చబడాలి అని సూచించారు. ఈ సర్వే పనిని ఫీల్డ్ సిబ్బందికి (సర్వేయర్లు) అప్పగించి నవంబర్ 30వ తేదీలోపు ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తిచేయాలని గౌరవ ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.



## ఇంకొల్లులో క్షుద్రపూజల కలకలం

ఇంకొల్లు మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇంకొల్లులో మంగళవారం క్షుద్రపూజల కలకలం నెలకొంది. ఇంకొల్లు నుండి పావులూరుకు వెళ్లే రహదారిలోని పొలాల్లో తూముల వద్ద ఈ క్షుద్ర పూజలు చేసినట్లుగా ఉన్న ఆనవాళ్ళను అటుగా పొలం పనులకు వెళుతున్న రైతులు చూసి, గ్రామస్తులకు తెలియజేసారు. క్షుద్ర పూజలు చేసినట్లుగా అనుమానిస్తున్న ప్రాంతంలో నిమ్మకాయలు, పసుపు, కుంకమ బొమ్మలు, దీపాలు తదితర సామగ్రి ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. క్షుద్ర పూజల కలకలంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఎవరైనా క్షుద్ర పూజలు చేసారా లేక మరి ఏం జరిగిఉంటుందో ననే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.



## బుదాల యెసోబుని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం పెద్ద యాచవరం గ్రామంలో బుదాల యెసొబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్‌లో శాస్త్ర చికిత్స అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పరామర్శించారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత మెగా పశువైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని విజయవాడ డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ టి వి సుధాకర్ పేర్కొన్నారు.కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో రాష్ట్రీయా గోకుల్ మిషన్ ఆంధ్ర ప్రదేశ్ పశుగణభివృద్ధి సంస్థ ,పశు సంవర్ధక శాఖ మరియు శ్రీ సత్య సాయి సేవ సమస్థలు బాపట్ల జిల్లా గ్రామ సేవల విభాగం సంయుక్తంగా మెగా ఉచిత వైద్య శిబిరం, మేలు జాతి లేగ దూడల అందాల పోటీ ను నిర్వహించారు. ఈ శిబిరంలో 115 పశువులకు గర్భ కోశ వ్యాధి చికిత్స,800 జనరల్ కేసులు,200 దూడలకు నట్టల నివారణ చేయడం జరిగింది.120 లేగ దూడలు అందాల పోటీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ అన్సారీ,కిరణ్ ,తిరుమల తేజ,సాహిత్య,నాగార్జున, రేచల్ దివ్య,శివ కుమారి,వనజా లక్ష్మీలు పాల్గొని గర్భకోశ వ్యాధులు,జనరల్,నట్టల నివారణకు వైద్య



పరీక్షలు నిర్వహించి విశ్రాంత డాక్టర్ పున్నయ్య శాస్త్రి సమకూర్చిన మందులను అందజేశారు.లేగ దూడల ప్రదర్శన నిర్వహించి ప్రథమ ద్వితీయ,తృతీయ బహుమతులు, రైతులకు కన్సల్టెంట్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎ.హెచ్. ఓ. బాపట్ల డా. వి.వేణు గోపాల్ , ఈ.ఓ. డీఎల్ డి ఏ వై.సుధాకర్ , ఏ డి వి.శ్రీనివాసరావు ,బాపట్ల మండలం గ్రామ సేవల విభాగం జిల్లా ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు, ఇంచార్జి కన్వీనర్ అచ్యుత వెంకన్న,ఇంకొల్లు శ్రీనివాసరావు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసను అరికట్టాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళలపై హింస వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ,ఐ సి డి ఎస్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం డి ఆర్ డి ఎ వెలుగు కార్యాలయంలో మహిళల భద్రత, గౌరవం, సమానత్వంపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళలపై హింస అనేది వ్యక్తిగత సమస్య కాదని ఇది సమాజాన్ని దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని పేర్కొన్నారు. శారీరక, మానసిక, లైంగిక, ఆర్థిక, ఆన్‌లైన్ హింస వంటి అన్ని రూపాలను అరికట్టాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు




రావాలన్నారు.న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ మహిళల భద్రతా చట్టాలు పోష్, గృహహింస చట్టం, పోక్సో,బాల్యవివాహాల నియంత్రణ పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎం అశోక్ ,ఐ సి డి ఎస్ సూపర్‌వైజర్ సుమతి,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,కనిగిరి మండల సమఖ్య అధ్యక్షురాలు కె. నాగలక్ష్మి, కార్యదర్శి కొమ్మ రగిరి రమణ, డి ఆర్ డి ఎ వెలుగు సి సి లు సుబ్రహ్మణ్యం, కె వి రమణయ్య,ఎస్ కె ఎం బాషా,ఎస్ వజ్రమ్మ, ఎం ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడ మగ తారతమ్యం లేకుండా నవ సమాజాన్ని నిర్మించాలి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: కేంద్ర మంత్రి శైలేష్ కుమార్ సింగ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కేంద్ర అదనపు కార్యదర్శి జిపికే.అనిల్ కుమార్ల ప్రత్యక్ష ప్రసంగాన్ని భట్టిప్రోలు మండల పరిధిలోని యూనిమేటర్లు, మండల సమాఖ్య కార్య నిర్వాహక సభ్యులు, ప్రతినిధులు,మండల స్థాయి అధి కారులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. తదనంతరం మండల ప్రజ పరిషత్ సమావేశ హాల్ నందు జాలాది ధనలక్ష్మీ అధ్యక్షతన ఎంపీపీ దావూరి వెంకట లలితా మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఉన్న స్త్రీ విద్యా వంతులుగా ఎదిగితే సమ సమాజానికి దోహద పడుతారన్నారు. ఎంపీడీవో సాతులూరి వెంకట రమణ మాట్లాడుతూ కుటుంబాలలో నీ ఆడ,




మగ పిల్లలను తారతమ్యం లేకుండా మంచి ఆలవాట్లు నేర్పి సమ సమాజానికి తోడ్పడేలా చూడాలన్నారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,సిసిలు దాసరి హనుమత్ పొనుగోటి నరేంద్ర,బత్తుల శిరీష, సిఆర్పిలు అనూరాధ,సరిత, మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు యానిమేటల్లో పాల్గొన్నారు.



## ఉద్యాన పంటలతో అధిక ఆదాయం

అద్దంకి, మేజర్‌న్యూస్: ఉద్యాన పంటలతో అధిక ఆదాయం పొందవచ్చని అద్దంకి ఉద్యాన అధికారిణి ఎస్.దీప్తి అన్నారు. వెంకటాపురం మరియు విప్పర్లవారి పాలెం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఉద్యాన పంటలు డ్రాగన్ ఫ్రూట్, జామ, కొబ్బరి సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో ప్రతి రైతు తమ వివరాలు అందించి గ్రామ వ్యవసాయ సహాయకులుకు సహకారం అందించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ రైతులకు డౌన్లోడ్ చేస్తారని అది రైతులకు బాగా సహాయ పడుతుందని తెలిపారు. ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక , సర్పంచ్ బోనిగల శాంతమ్మ పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోనిసూరేపల్లి, తుమ్మలచెరువు, మరియుకలుజువలపాడు,గ్రామాలలో రైతన్న మీకోసం సిబ్బందిచేస్తున్న సర్వేనుసమర్ధవంతంగానిర్వహించాలని మండల తహసీల్దార్ కిషోర్, కుమార్,సిబ్బందినిఆదేశించారు. మండలవ్యవసాయఅధికారి పిజోష్నాదేవి, మాట్లాడుతూ, ఆండ్రాయిడ్, ఫోన్‌ఉన్న ప్రతిరైతుతప్పనిసరిగా APAIMS యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ క్రాప్ లో నమోదైన ప్రతి రైతు ఆపైమ్స్,సర్వేమరియువ్యవసాయ యాంత్రీకరణ సర్వే లో నమోదు చేసుకోవాలని తెలిపారు.వ్యవసాయ శాఖ సిబ్బంది త్వరితగతిన ప్రతి రైతు సమగ్ర సమాచారాన్ని పొందుపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది జిలానీ, మల్లికార్జున, సుస్మిత, శ్వేత, మేరీమని , ఏఈఓ దేవేంద్ర, రైతులు పాల్గొన్నారు.



## జెండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరణ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గృహంలో పిల్లలకు చిన్నతనం నుంచే లింగ సమానత్వం పట్ల అవగాహన కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత వివక్ష వ్యతిరేకంగా పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో గ్రామాలలో ప్రతి ఒక్కరికి లింగ వివక్ష పట్ల అవగాహన కల్పించి తద్వారా మహిళలకు సమాజంలో మంచి గౌరవం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, ఏపిఎం గోపీచంద్ మండల సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షుడు సిద్ధం పాపారావు తెలిపారు. చిన్నగంజాం జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు కె.రామరావు, రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి పి.సురేష్ పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా బి.బిక్షాలు బాబు నిర్వర్తించారు. నూతన కమిటీలో గౌరవాధ్యక్షుడు ఎస్ వి సుబ్బారావు, అధ్యక్షుడు సిహెచ్.వెంకట్, సహాధ్యక్షుడు షేక్‌నాయబ్ రసూల్, మహిళా సహాధ్యక్షురాలు కెవిఎస్ సునీత, ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీనివాస రావు, కోశాధికారి నంగు శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి పి.హిమవం తేశ్వరి తదితరులు ఎన్నుకోబడ్డారు. అలాగే విభాగ కమిటీలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# చెత్త సేకరణలో నూతన విధానాలు

## చెత్త సేకరణలో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా చర్యలు తీసుకోవాలి

## ఓఎంసి కమిషనర్ వెంకటేశ్వరరావు వెల్లడి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో నూతన విధానాలను వచ్చే ఏడాది జనవరి నుంచి అమలు చేయను న్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో స్వచ్ఛ మిత్రలు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, కార్పొరేషన్ శానిటేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో శానిటేషన్‌లో మార్పులు తీసుకురావడానికి పైలట్ ప్రాజెక్టు కింద ఐటిసి సహకారంతో 'వావ్' అనే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. 30 మంది స్వచ్ఛమిత్రలను ఏర్పాటు చేసి పారిశుధ్యంపై నగర ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి ఇవ్వడం మీద ప్రజలకు విస్తృంగా అవగాహన కల్పించామని తెలిపారు. అందులో భాగంగా వచ్చే ఏడాది జనవరి నుంచి నగరంలో బుధ, ఆదివారాలలో రెండు రోజులు పొడిచెత్త సేకరణ, మిగిలిన ఐదు రోజులు తడిచెత్త సేకరణ జరుగుతోందని తెలిపారు. నగరాన్ని క్లీన్ నగరంగా తీర్చిదిద్దేందుకు రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ మీద ప్రతినెలా ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటుందని వివరించారు. ఈనెల ఐవిఆర్ఎస్ సిస్టం ప్రకారం ఒంగోలు నగరంలో శానిటేషన్ నిర్వహణ మీద ప్రజలు సంతృప్తిగా లేరని రిపోర్టు వచ్చిందని తెలిపారు.



ఇలాంటి ఫీడ్ బ్యాక్ ప్రజల నుంచి రాకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌ను కమిషనర్ ఆదేశించారు. స్వచ్ఛ మిత్రలు వారి పరిధిలోని సచివాలయాల పరిధిలో పర్యటించి ప్రజల నుంచి వివరాలు సేకరించాలని తెలిపారు. చెత్త సేకరణ రెగ్యులర్‌గా జరుగుతుందా.. లేదా.. కాలువలను శుభ్రం చేస్తున్నారా.. చెత్త కుప్పలను తీస్తున్నారనే వివరాలు సేకరించి రిపోర్టు ఇవ్వాలని స్వచ్ఛ మిత్రలను కమిషనర్ కోరారు. ప్రజలతో శానిటేషన్ సిబ్బంది మర్యాదగా వ్యవహరించడం ద్వారా ప్రజల్లో వచ్చిన నెగిటివ్ ఫీడ్ బ్యాక్‌ను తగ్గించు కునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆదిశగా మొత్తం శానిటేషన్ సిబ్బంది పనితీరు ఉండాలని సూచించారు. సమావేశంలో హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, అన్నీ శానిటేషన్ డివిజన్ల ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ కార్యదర్శులు, స్వచ్ఛ మిత్రలు పాల్గొన్నారు.







# రైతు పక్షపాతి సీఎం చంద్రబాబు

## ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రైతు పక్షపాతి చంద్రబాబు అని రైతులను ఆర్థికంగా ఎదిగేందుకు వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీ ప్రవేశపెట్టి ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని నియోజక వర్గం ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడలో మంగళవారం జరిగిన రైతన్న మీకోసంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతుల అభి వృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రైతుల సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకుంటా మన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పంచ సూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతుందని వివరించారు. ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగంపై రైతులకు అవగాహన పెంచి నీటి భద్రత, ప్రకృతి సేద్యంలో టెక్నాలజీని వినియోగించుకొని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వ సహాయం అనే పంచ సూత్రాలతో రైతును రాజుగా చూడాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే లక్ష్యంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు రావడం జరిగిందని అన్నారు. డిమాండ్ ఆధారిత పంటలే రైతుకు భవిష్యత్తు అని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం అన్నారు. రైతు సేవా కేంద్రాలలో పూర్తి యాంత్రిక సేవలు అందుబాటు లోకి తేవడం డ్రోన్‌లతో డిసీస్ ఐడెంటిఫికేషన్ చేసేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారన్నారని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఏడిఏ బాలాజీ నాయక్, వ్యవసాయ అధికారిని కె.రాధా, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, ఉయ్యాలవాడ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో షాపుల వేలానికి విశేష స్పందన

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక ఊరచెరువులోని దామోదర సంజీవయ్య కొత్త కూరగాయల మార్కెట్‌లో ఖాళీగా ఉన్న షాపులకు నగరపాలకసంస్థ అధికారులు మంగళవారం వేలం నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో వేలం ప్రక్రియ జరిగింది. మొత్తం 93 షాపులకు వేలం నిర్వహించగా విశేష స్పందన వచ్చింది. వేలంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చారు. దీంతో కార్పొరేషన్ కార్యాలయం సందడిగా కనిపించింది. కొన్ని షాపులను వేలంలో ఎక్కువ పాటదారులకు ఖరారు చేయగా, కొన్ని షాపులకు పోటీలేని కారణంగా వేలాన్ని నిలిపివేశారు. పోటీ లేని షాపులకు తిరిగి మరోసారి వేలాన్ని నిర్వహించనున్నారు. మంగళవారం పొద్దుపోయే వరకు వేలం ప్రక్రియ కొనసాగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, రెవెన్యూ అధికారి భాస్కర్, ఆర్ఐలు కళ్యాణి, నరేంద్ర, క్రాంతి, శ్రీనివాసులు, నిరుపమ్, తదితరులు పాల్గొన్నారు.





## అనునిత్యం ప్రజల్లో ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** డివిజన్లలో అభివృద్ధి కుంటుపడుతుందన్న విషయం అందరూ గ్రహించాలని కోరారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల వస్తున్న క్రమంలో ప్రభుత్వ పథకాలను విరివిగా ప్రజల్లో తీసుకెళ్లాలని సూచించారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తెలుగు దేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని క్యాడర్‌కు దామచర్ల సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ వెంకట్రావు, నగర అధ్యక్షులు బండారు మదన్, టిడిపి నేతలు, డివిజన్ నేతలు, మహిళలు ఉన్నారు.

# అవినీతి రుజువై.. సర్పంచ్ చెక్ పవర్ రద్దు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామ పంచాయతీ లో జరిగిన నిధుల దుర్వినియోగంపై జరిగిన విచారణలో సర్పంచి ధారా రవికిరణ్మయి రూ.60 లక్షల అక్రమ చెల్లింపులు, ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు రుజువైనందున సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు గ్రామ పంచాయతీ అధికారి కేవల్ ప్రభాకర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామపంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, భట్టిప్రోలు వారికి డ్రాయింగ్ పవర్ అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ జిల్లాలో మేజర్ పంచాయతగా పేరెన్నిక గన్న పెద్ద పంచాయతీ గా ఉంది, సంవత్సరానికి ఒక కోటి 70 లక్షల ఆదాయం కలిగిన గ్రామ పంచాయతీ లో గత వైసిపి ప్రభుత్వ పరిపాలనలో భట్టిప్రోలు గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారుల పరిపాలనలో రూ.1.82కోట్లు, 91,861లు, తరువాత ఎన్నికైన సర్పంచ్ దారా రవి కిరణ్మయి పదవీకాలంలో రూ.60 లక్షల అక్రమ చెల్లింపులు, ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు అధికారుల విచారణలో తేటతెల్లమైంది. ఈ విధమైన ప్రజాధనం అక్రమ చెల్లింపులు దుర్వినియోగానికి సంబంధిం చిన ఆరోపణలపై నిజాలు వెల్లడై, విచారణ అధికారులు అవినీతిని నిగ్గు తేల్చిన నేపథ్యంలో ఈ మేరకు సర్పంచ్ చెక్ పవర్ ను రద్దు చేసినట్లు, దుర్వినియోగమైన ప్రజాధనం తిరిగి రాబట్టేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విధమైన చెక్ పవర్ రద్దుకు సంబంధించిన ఉత్తర్వు లు కాపీలను భట్టిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ద్వారా మంగళవారం భట్టిప్రోలు సర్పంచ్ కు అందజేయనునట్లు అధికారులు తెలిపారు.

భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ చెక్ పవర్ రద్దు విషయమై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా స్పందిస్తూ గత వైసిపి ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలలో భట్టిప్రోలు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై తెదేపా రాష్ట్ర కార్యదర్శి అనేక సందర్భాలలో సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి నిజాలను నిగ్గు తేల్చమని విజ్ఞాపనలు దాఖలు చేసిన నేపథ్యం లో, ఈ మేరకు చర్యలు తీసుకుని సంబంధిత అధికా రుల ద్వారా ప్రత్యేక విచారణ బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేసిన నేపథ్యంలో ఈ అవినీతి వెలుగు చూసినట్లు, సుమారు రెండు కోట్ల 30 లక్షలు ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లుగా, సాయిబాబా చేసిన ఫిర్యాదులోని ఆరోపణలు నిజమైనట్లుగా ప్రజలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో నీతి నిజాయితీలతో, నిబద్ధతతో పనిచేసేటటువంటి వ్యక్తులకు అవకాశం కల్పించి,గ్రామ అభివృద్ధికి చేదోడుగా నిలబడాలని సాయిబాబా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మార్కాపురం జిల్లాకు గ్రీన్‌సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి** సమయంలో స్పష్టమైన ప్రకటన చేశారు. మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని, అద్దంకి, కందుకూరును తిరిగి ప్రకాశంలో కలుపుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మార్కాపురం జిల్లా ఏర్పాటుకు లైన్ క్లియర్ చేశారు. అద్దంకి, కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలోకి తీసుకురానున్నారు మార్కాపురం రెవెన్యూ డివిజన్ లోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాల్లో ఉండనున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో జిల్లా ఏర్పాటు కానుంది.

**ప్రజల బాధలు విన్న ప్రభుత్వం**

కందుకూరు, అద్దంకి నియోజకవర్గాల ప్రజలకు ఒంగోలు కేంద్రం దగ్గరగా ఉంటుంది. 24 గంటలు రవాణా సదుపాయం కూడా ఉంది. వారిని గతంలో బాపట్ల, నెల్లూరు జిల్లాలోకి కలపడంతో ఆప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏదైనా పనులపై జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అనేక వ్యయప్రయాసలు పడాల్సి వచ్చేది. ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని అటు కందుకూరు, ఇటు అద్దంకి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు అనేక సందర్భాలలో వారి ఆవేదనను అనేక వేదికలపై వినిపించారు. వారి వేదనను విన్న ప్రభుత్వం అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశంలోకి తీసుకువచ్చింది. ఈ నిర్ణయాన్ని అటు అద్దంకి, ఇటు కందుకూరు నియోజకవర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారు.

**ఉమ్మడి ప్రకాశంలోనే రెండు జిల్లాలు**

గత వైసిపి పాలకులు ఉమ్మడి ప్రకాశం జిల్లాను మూడు ముక్కలు చేశారు. ప్రజల విన్నపాలు పట్టించుకోకుండా ఇష్టారీతిన జిల్లాల పునర్విభజన చేశారు. ఈక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలను బాపట్ల, నెల్లూరు జిల్లాల్లోకి కలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా శాస్త్రీయంగా ఆలోచించి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గతంలో ఉన్న పది నియోజకవర్గాలతో ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఏర్పాటు చేయనుంది. ప్రభుత్వ నిర్ణయం పట్ల అటు ప్రజల్లోనూ, ఇటు ప్రజాప్రతినిధులలోనూ సానుకూలత వ్యక్తమవుతోంది. గతంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న చీరాల, పర్చూరును మినహాయిస్తే మిగిలిన 10 నియోజకవర్గాలు ఇప్పుడు మార్కాపురం, ప్రకాశం జిల్లాలోకి వచ్చాయి. పాత ప్రకాశం జిల్లా మూలాలు కదలకుండా ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తుండటం, ప్రకాశం జిల్లాను కూర్పు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# వ్యవసాయ రంగం రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభం వ్యవసాయ రంగమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా అన్నారు.రైతన్నా! మీకోసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం భట్టిప్రోలు గ్రామపంచాయతీ లోని అద్దేపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో సాయిబాబా నేతృత్వంలో రైతు లకు కరపత్రాలను అందించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను రైతన్నల వినియోగి ంచుకోవాలన్నారు.రైతులకు మేలు జరిగే ఐదు అంశాలతో కూడిన కరపత్రాలను అందించారు. రైతన్నలు నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలను పండించాలని,అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుంచి మద్దతు ధర లభించే విధంగా



కృషి చేయాలన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాడి రైతులు అండగా ఉండే విధంగా అనేక చర్యలు చేపడుతున్నదన్నారు.పాల ఉత్పత్తికి రైతులకు ఉప యోగపడే విధంగా గోకులాలను ఏర్పాటు చేయ టం,పశుగ్రాసాల పెంపకం,పసుదానా పంపిణీ, ఆరోగ్య పరిరక్షణకు అన్ని రకాల టీకాలు అంద జేయడం జరుగుతున్నదన్నారు. సంపద సృష్టిజర గటానికి పెట్టుబడులు పరిశ్రమలు వచ్చే విధంగా సంవత్స నర కాలంలో 613 ఎంవోయూలు ఏర్పాటు చేసుకుని వీటి ద్వారా రూ 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు,16 లక్షల ఉద్యో గాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టుతున్నదన్నారు.ప్రస్తుతం రాష్ట్రం సం క్షోభం నుంచి..సంక్షేమం దిశగా సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోనికి తెచ్చారన్నారు.17 నెలల కాలం లో సూపర్ సిక్స్..సూపర్ హిట్ చేశారని, తల్లికి వం దనం, శ్రీ శక్తి,ఉచిత బస్సు ,దీపం పథకం. 2,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,20 లక్షల ఉద్యో గాలు, మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి సం క్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని సాయి బాబా పేర్కొన్నారు. డొక్కు పెద శ్రీని వాసరావు,యడ్ల జయసీలరావు,డొక్కు చిన శ్రీని వాసరావు,కంభం సుధీర్,సువ్వ బాబురావు, కొర్ని పాటి లోకానంద్, పలువురు టిడిపి నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజల్లో డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై అవగాహన

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం దాసు తెలిపారు మంగళవారం శ్రీ ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం లో భాగంగా పంచాయతీలో చేపట్టిన కార్యక్రమం నాలుగో రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతి ఇంటికి తిరిగి డిజిటల్ వ్యవస్థ గురించి క్షుణ్ణంగా వివరించారు ఈ సందర్భంగా డాక్టర్ దాసు గ్రామస్థులకు క్యాష్‌లెస్ లావాదేవీలు, యూపీఐ వినియోగం, ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపుల భద్రతా చర్యలు వంటి అంశాలపై విపులంగా తెలియజేశారు. గ్రామ ప్రజల్లో డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.గ్రామస్తులు ఈ అవగాహన కార్యక్రమానికి మంచి స్పందన అందించి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించారు.



## మానవ ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలి: ఎంపిడిఓ

నగరం, మేజర్ న్యూస్: రాజ్యాంగం ప్రసాదించిన మానవ హక్కులు, ప్రాథమిక హక్కులు, విధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మహిళలపట్ల జరుగుతున్న హింసలకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ర్యాలీగా కుమార్తె అయినా కుమారుడైనా తారతమ్యం చూపమని, సమాన విద్య, ఎదుగుదల కోసం పిల్లలందరికీ సమానంగా అవకాశాలు కల్పిస్తామని, బాల్య, బలవంతపు వివాహాలు, గృహ హింసను వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కార్యాలయ, పంచాయితీ, వెల్ఫేర్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం సద్వినియోగపరుచుకోవాలి




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్.ఎల్.నారా యణ రెడ్డి కోరారు. సంతనూతలపాడు మం డలం పేర్నమిట్ట, ఎండ్లూరు గ్రామాల్లో మంగళవారం రైతు సేవా కేంద్రాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతుల రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారిని పి.పావని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఐదు విధి విధానాలలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, తదితర వాటికి సంబంధించి ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం తదితర అంశాలపై ఏవో పావని వివరించారు. చిరుధాన్యాల సాగును రైతులు సాగు చేయాలన్నారు. రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని రైతులు చేపట్టాలని ఏవో పావని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ చీరాలగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పురపాలక సంఘ కౌన్సిలు హాలులో మంగళవారం వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్ మెంట్, సెక్రటరీలు, వార్డు ఎమినిటి సెక్రటరీలు, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు,పబ్లిక్ హెల్త్ మేస్త్రులకు ఒక రోజు సామర్థ్యాల పెంపు పై శిక్షణ కార్యక్రమము జరిగింది.స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగావిచ్చేసిన మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘము నందు ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణముగా తెలుసుకొని ఆచరిస్తే చెత్త నుండి సంపాదనపొందవచ్చని, ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ చీరాల గా తీర్చిదిద్దాలంటే అందరు చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని స్వచ్ఛత విషయములో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ చీరాల గా తీర్చిదిద్దుకో వచ్చునని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్సయ్యద్ అబ్దుల్ రషీద్, ,అసిస్టెంట్ఇంజనీరు శ్రీమతి డి. గీతాశ్రీ పాల్గొన్నారు.



## కుమారి లక్ష్మీవర్షిణిని ఆశీర్వదించిన కదిరి దంపతులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల సిఎస్‌పురం పట్టణంలో జరిగిన మన్నేపల్లి రవికుమార్ కుమార్తె కుమారి లక్ష్మీవర్షిణి పుష్పాలంకరణ వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు రాణి దంపతులు పాల్గొని కుమారి లక్ష్మీవర్షిణిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు రాణి దంపతులు, మన్నేపల్లి రవి, సురేష్ బ్రదర్స్, బోయిన మహేంద్ర, రాయుడు, కుటుంబసభ్యులు ఉన్నారు.

## నేల ఆరోగ్యం సారవంతంపై అవగాహన సదస్సు

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: మండలం లోని కోనేటి పురం గ్రామంలో నేల ఆరో గ్యం మరియు సారవంతమైన నేల పదకం గురించి అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ కార్యక్రమానిక 'బాపట్లజిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ గారు అధ్యక్షత వహించారు.ఈ కార్యకమంలో సెలైన్ వాటర్ స్కీమ్ శాస్త్రవేత్త మధువాణి మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన నేల యొక్క ఆవశ్యకతను వివరించారు.నేల సారవంతం చేయటానికి ఆర్గానిక్ ఎరువులు వాడకంతో పాటుగా,అందరూ తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసుకోవాలని ఆమె కోరారు.ప్రతీ రైతూ విధిగా ప్రతీ సంవత్సరం మట్టి మరియు నీటి పరిక్షలు చేయించుకుని, సదరు రిపోర్టుకు అనుగుణంగా ఎరువులు వాడటం ద్వారా నేల ఆరోగ్యం మెరుగు పడుతుందని సూచించారు.తర్వాత డీ.ఎ.ఓ మాట్లాడుతూ,మండలంలో వరి కోతకు వచ్చి ఉన్నందున ప్రతీ రైతూ రైతు సేవా కేంద్రాల ద్వారా దాన్యం అమ్ముకునేలా ఏర్పాట్లు



చేయాలని సంబంధిత అధికారులకి సూచిం చారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకు ండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆమె అన్నారు.రైతులందరూ ప్రభుత్వ మద్దతు ధరకి రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకోవాలని వారిని కోరారు. తర్వాత ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతన్న మీకోసం కార్యక్రమం గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని ప్రతీ రైతు ఇంటి దగ్గరికీ తీసుకు వెళ్లాలని సూచిం చారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటరు అచ్యుత రాజు,ఏడి రేపల్లె లక్ష్మి,మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి మరియు వ్యవసాయ సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతన్నా మీ కోసం సర్వేను ఉపయోగించుకోవాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు రైతన్న మీకోసం సర్వేను ఉపయోగించుకుని లబ్ధి పొందాలని ఏరువాక బాపట్ల కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే అచ్యుత రాజు సూచించారు. మంగళ వారం ప్రభుత్వం వారు చేపట్టిన నేల ఆరోగ్యం సారవంతమైన నేల పథకం లో భాగంగా వ్యవసాయ శాఖ వారు రేపల్లె మండలం లోని గుడికాయలంక గ్రామ పంచాయతీ నందు రైతులతో సమావేశం నిర్వహించి రైతులకు నేలను సారవంతంగా ఎలా తయారు చేసుకోవాలో ఎరువులు ఏ పరిమాణంలో ఉపయోగించుకోవాలో తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ వ్యవసాయ భూములు భూసార పరీక్షలు జరిపించుకోవడం వల్ల ఆ నేల యొక్క ఆరోగ్యం సారవంతమైన కాదా అని తెలుసుకొని దాన్ని తగిన సూచన ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. అందులో భాగంగా ప్రతి రైతు ఇంటి ఇంటికి తిరిగి సచివాయ సిబ్బంది సర్వే చేస్తారు అని తెలియచేశారు . ఈ సమావేశం లో ప్రిన్సిపాల్ సైంటిస్ట్ సెలైన్ రీసెర్చ్ స్టేషన్ బాపట్ల డాక్టర్ మధురవాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మీ, మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు , రైతు సేవ కేంద్రం సిబ్బంది అట్లా తేజ, పి.వి.ఆర్.ఎస్.కె ప్రసాద్ , ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది గ్రామ పంచాయతీ నాయకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ కార్యక్రమాన్ని పక్కాగా జరపాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని టంగుటూరు గ్రామంలో స్వామి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని మాజీ ఎంపీపీ, మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ పేర్కొ న్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన స్వామిత్వ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటి కొలత లకు, డాక్యుమెంట్లకు కొలతలు సరిగా ఉన్నవో, లేదో సరిచూసుకొని తేడాలు గమనించి వాటిని సరి దిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, ఏఎంసి డైరెక్టర్ తోకల భారతి, ఉప సర్పంచ్ మక్కిన కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## క్రీడాపోటీల్లో కదిరిబాబురావు కళాశాల విద్యార్థులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కడప జిల్లా పులివెందులలోని ఆచార్య ఎన్జీరంగా ఆహార విజ్ఞాన శాస్త్రసాంకేతిక కళాశాలలో 2025-26 సంవత్సరానికి మూడురోజుల పాటు జరుగుతున్న మొదటిదశ అంతర కళాశాలల క్రీడలు, సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండవరోజు మంగళవారం కళాశాలకు చెందిన విద్యార్థులు క్యారంబోర్డులో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ద్వితీయస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అధ్యాపక సిబ్బంది క్యారంబోర్డులో రాణించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## చర్మ, డప్పు కళాకారుల పింఛన్లు మంజూరు చేయాలి

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మాదిగ చర్మకారుల డప్పు కళాకారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మండలంలోని సుంకేసుల గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు నల్లూరి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ డప్పు కళాకారులకు చర్మకారులకు పింఛన్లు మంజూరులో లేవని పాత పెన్షన్ ఉన్నాయని, నూతన పింఛన్ల కోసం ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసి చర్మకారులకు, డప్పు కళాకారులకు డిసెంబర్ నెలలో పింఛన్లు విడుదల చేయాలని, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కోరుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తినే దైవంగా భావించి చర్మకారులకు డప్పు కళాకారులకు హార్థిక సహాయం రూ.2లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



## 'రైతన్న - మీకోసం' వారోత్సవాలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతన్న - మీకోసం వారోత్సవాలకి సంబంధించిన సూచనలు తూముడు గ్రామంలో సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందిను ఒక టీం ను వేసారు ఇందులో ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ, విఆర్ఓ, ఎనర్జీ అసిస్టెంట్ కృత్రిమ వ్యవసాయదారుడు అందరూ కలిసి టీంగా వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతుల గురించి మంచి సర్వే నిర్వహించిందని రైతులకు పంటకు నీరు అందుతుందా లేదా నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని తెలిపారు. ఈ సర్వే ఈనెల 24వ తేది నుంచి వచ్చే నెల 3 తారీకు వరకు ఈ సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. ః



## కొండపేటలో కోటి సంతకాల సేకరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కొండపేట గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ ఆర్సిపి పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గిద్దలూరు పట్టణ వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు మానం బాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సిబిజడ్ చర్చి125 వసంతాల పండుగకు ఆహ్వానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల సెంటినరీ బాప్టిస్టు సియోను దేవాలయము నందు అసోసియేట్ సంఘ కాపరి రెవ. డి. యం. రాహుల్ దేవ్ అధ్యక్షతన ముందుగా జరగబోయే 125 వ, వార్షికోత్సవ పండుగను పురస్కరించుకొని మంగళవారం సమావేశము ఏర్పాటు చేయబడినది. సంఘ కాపరి రెవ.యం. పవిత్ర కుమార్ మాట్లాడుతూ 125 సం. ల ఘన చరిత్ర కల్గిన ఈ సంఘం క్రైస్తవ సమాజాన్ని చైతన్యపరచి ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడిందని తెలియజేసినారు. సంఘ కార్యదర్శి శ్రీ జె. క్రిష్టఫర్ మాట్లాడుతూ 1900 సం. లో స్థాపించబడిన ఈ సంఘము బాపట్ల పట్టణములో మొట్ట మొదటి క్రైస్తవసంఘముగా రూపుదిద్దుకొని, గ్రామ నడిబొడ్డులో ఒక ల్యాండ్ మార్క్ గా ఏర్పడటానికి మిషనరీలు, సంఘ కాపరులు, సంఘ పెద్దలు, సంఘస్థుల సహకారము ఎంతగానో ఉందని తెలియజేసినారు. ప్రోగ్రామ్ కమిటి చైర్మన్ శ్రీ జె. ఎస్. హెర్బర్ట్ గారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను 1882 సం. లో రెవ. బుల్లార్డ్ దంపతులు అమెరికా దేశమునుండి వచ్చి, వారిని దగ్గరకు తీసికొని వారికి విద్య, వైద్య, ఆహార, అధ్యాత్మిక సౌకర్యాలను కల్పించి నేటికి వారిలో పరిశుభ్రత, ఆర్థిక స్వాంత్ర్యతతో పాటు ఉన్నత విద్యావంతులుగా మార్చబడ్డ వైనం ఎంతో గొప్పది, వారి సేవలు ఎంతోగంభీరమైనవి. వారు కుటుంబాలను వదలీ ఇక్కడ కఠిక దారిద్ర్యము అనుభవించి బలహీన వర్గాలకు చేయూతనిచ్చిన ఘనత వారిదని చెప్పక తప్పదు. ఈ నూట ఇరువది వసంతాల పండుగలో వారిని స్మరించుకొంటు వారి సేవలను కొనియాడటం ఎంతో అవసరం. క్రైస్తవ సమాజానికే కాకుండా బాపట్ల పట్టణములో బ్యాంకింగ్ సిస్టమ్, వైద్య సదుపాయాలు, డ్రైనేజ్ సిస్టమ్ పరిశుభ్రత, వాటర్ మేనేజ్మెంట్, విద్య, వ్యవసాయమెళుకవలు వంటి అంశాలను బాపట్ల పురజనులకు అందించిన ఘనత వారిదే అని చెప్పకతప్పదు. ఈ కార్యక్రమములలో సిహెచ్. చిట్టి బాబు, ఇస్సాకు, జాన్ సన్, యం. రత్న కుమార్, జె. రత్న కుమార్ తదితర పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రమాదాలు లేని బాపట్లగా చూడాలి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రమాదాలు జరగని బాపట్లగా ప్రతి ఒక్కరూ తీర్చిదిద్దాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల కర్లపాలెం రహదారిలో సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును మంగళవారం జంక్షన్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక సంఖ్యలో జాతీయ రహదా రులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారని, రోడ్డు ప్రమాదాల నివారించడా నికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొంతమేర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామ న్నారు. బాపట్లలో నాలుగు వైపులా ప్రమాదాలు జరగకు ండా తమ వంతు బాధ్యతగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోలీసులు, మోటార్ వాహనాల తనిఖీ అధికారులు నిరంతరం రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఆర్గనైజేషన్ సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహాయంతో బాపట్ల కర్లపాలెం రహదారిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని చెప్పారు.

## హైడ్రోపోనిక్స్ సాంకేతిక సాగు పరికరాల వినియోగంపై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: శిక్షణ శిబిరాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మట్టి లేకుండా కేవలం నీటితో పంటలు పండించే విధానాలైనా హైడ్రోపోనిక్స్ ఎరోపోనిక్స్ గురించి అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకి అనుగుణంగా పంటలు ఎలా పండించాలి అధిక దిగుబడి పొందుతూ తక్కువ స్థలంలో ఎక్కువ పంట ఏ విధంగా పండించాలో వివరించారు. హైడ్రోపోనిక్స్ అంటే హైడ్రో=నీరు, పోనిక్స్=పని నీటిలో మొక్కకి కావాల్సిన పోషకాలు కలిపి మొక్కల్ని పెంచడం అనే విప్లవాత్మక పద్ధతి ద్వారా తక్కువ నీటిని ఉపయోగించడం వలన మొక్కలు రెండింతలు వేగంగా పెరుగుతాయి పోషక ద్రావణం నిరవధికంగా పెరుగుతూ మొక్క వేరు వ్యవస్థకి అందించబడుతుంది అందువలన భూమి పర్యావరణాన్ని రక్షించవచ్చు హైడ్రోపోనిక్ సాగును నీడలో బహిరంగముగా కూడా చేయవచ్చు. ఎరువులు పురుగు మందులు తక్కువగా వాడి పోషకాలు అధికంగా ఉండే ఆహార మన ఇంటి ఆవరణంలోనే చిన్న హైడ్రోపోనిక్స్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి పెంచవ చ్చు ఆంధ్రప్రదేశ్లోని ఎక్కడలేని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో మాత్రమే ఉన్న ఈ ఆధునిక టెక్నాలజీ గూర్చి రైతులు అందరూ తెలుసుకొని చేస్తూ లబ్ది పొందాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ జి రవిబాబు, డాక్టర్ కె కృపావతి, డాక్టర్ కె వి ఎస్ రామ్ రెడ్డి, డాక్టర్ బి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్, కారుణ్య, ఏవో పద్మ తులసి, పెద్దపులి వారి పాలెం చింతా వారి పాలెం నందిరాజ్ తోట నుండి రైతులు హాజరయ్యారు.

## పశుపోషకులకు దాణా పంపిణీ




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 50శాతం సబ్సిడీ రాయితీపై బస్సు పోషకులకు స్థానిక పశు వైద్యాధికారి జె శ్రావణి సోమవారం దాణా పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దానాలో 25శాతం మాంసం కృతులు ఉంటాయన్నారు వేసవిలో వీటి ద్వారా పాలు దిగుబడి మరియు వెన్న శాతం తగ్గకుండా ఉంటాయని మరోసారి రైతులకు అవగాహన కల్పించారు తెల్ల రేషన్ కార్డు కలిగిన పశుపోషకులు 50 కేజీల దాన వెయ్యి 110 ఉండగా 50శాతం రాయితీ పోను కేవలం 55 రూపాయలు మాత్రమే చెల్లించాలని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అధికారి తెలిపారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని పురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శివాలయంలో మండల టిడిపి కూటమి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, ఇండ్ల వెంకటసత్యం, మన్నేపల్లి రవికుమార్, రేనాటి వెంకటేశ్వర్లు, పోకల రవిచంద్ర, యం.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగంపై క్విజ్ పోటీలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న కటారివారి పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు డి. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై క్విజ్ మరియు టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ తయారీ పోటీలను నిర్వహించారు. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బుధవారం బహుమతులు అందజేస్తామని ప్రధానోపా టధ్యాయులు కె. పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్య వద్దకే నేను వస్తా: అన్నం



బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక సముద్రతీరం వద్ద షాపులను తొలగించక ముందే తాత్కాలికంగా తమకు షాపులను ఏర్పాటు చేసి తమ జీవనోపాధానికి ఇబ్బంది కలగకుండా చూడాలని. భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కు వినతి పత్రం ఇవ్వడానికి సూర్యలంక నుండి విచ్చేశారు. అన్నం సతీష్ ప్రభాకర్ అందుబాటులో లేకపోవడంతో. ఫోన్లో అన్నం సతీష్ తో మాట్లాడగా సమస్య మొత్తం విని మీరు నా వద్దకు రావద్దు నేనే బుధవారం ఉదయం 9 గంటలకు మీ సమస్య వద్దకు వస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: హరిజన, గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తర్వాతనే పేద ప్రజలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించిందని నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ తెలుగుదేశం నాయకులు దేవినేని చలమయ్య అన్నారు. సూర్య ప్రతినిధితో చలమయ్య మాట్లాడుతూ స్వర్గీయ దివంగత మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు నందమూరి తారక రామారావు పేదలకు గ్రామ 9 నెలలపాటు ప్రత్యేక వాహనంలో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని ఎన్నికల్లో పోటీ చేసి తెలుగుదేశం పార్టీకితెలుగుదేశం పార్టీకి మెజార్టీ అత్యధిక మెజార్టీ సీట్లలో తమ అభ్యర్థులను గెలిపించి ప్రత్యేకమైన గుర్తింపుతో అధికారం చేపట్టారని చలమయ్య అన్నారు ఆనాటి నుండి నేటి వరకు అన్న నందమూరి తార కరామారావు ఆశయాలకు అనుగు ణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు మెరుగైన చలమయ్య అన్నారు ఆనాటి నుండి నేటి వరకు అన్న నందమూరి తారకరామారావు ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు మెరుగైన సేవలందించి ప్రజామన్ననను పొంది రాష్ట్రానికి నాలుగో సారి ముఖ్యమంత్రి పదవిని పొందారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కంటే అనుభవం ఉన్న అధికారులతో సమీక్షలు నిర్వహించి నూతన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడంలో చంద్రబాబు ప్రజా సంక్షేమము అభివృద్ధి లక్ష్యంగా అధికారులతో శాసనసభ్యులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని రాజకీయ దురంధరుడని చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కేంద్ర ంలో కుటుంబ కేంద్రంలో కూటమి ప్రభుత్వానికి కూటమి మంచి సంబంధం ఉన్నాయని దీంతో రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీతో రాష్ట్ర సమస్యలు తెలియజేసి అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయించి తగిన విధంగా రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు పాటుపడతారని అదే తెలుగుదేశం లక్ష్యం అని చలమయ్య అన్నారు.



## గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి గైర్హాజరు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామాలలో స్వామి మిత్ర సర్వే కార్యక్రమం పూర్తి అయిన తర్వాత చేపట్టే గ్రామసభ తూతూ మంత్రంగా కే.బిట్రగుంట గ్రామంలో జరిగింది. మంగళవారం స్థానిక సచివాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు అయితే ఏర్పాటు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జరగాల్సి ఉండగా ఈ గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి గైర్హాజరయ్యారు. దీంతో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు ఈ గ్రామసభను అక్కడికి వచ్చిన ప్రజలతో స్వామి మిత్ర సర్వేపై గ్రామ సభలో చెప్పటంతో ఈ సభ తూతూ మంత్రంగా చేపట్టారు. ఈ విషయంపై గ్రామసభ మంగళవారం చేపట్టినట్టు పంచాయతీ కార్యదర్శి తెలిసినప్పటికీ ఆయన గైర్హాజరవడం ఆయన పనితీరుపై జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా తనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో గ్రామసభకు రాలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు.



## రహదారుల్లోని జంగిల్ తొలగింపు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సజ్జావారిపాలెం-పమిడిమర్రులోని ఆర్ & బి రహదారి ప్రక్క రోడ్డుకి ఇరువైపుల ఉన్న ముళ్ళ తుప్పలను ప్రొక్లెయినర్ సహాయంతో తొలగించామని, అన్ని గ్రామ పంచాయి తీల్లోని రహదారులు శుభ్రపరుస్తామని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ సహకారంతో రహదారుల కిరువైపుల గల ముళ్ళ మొక్కలు తొలగిస్తున్నట్లు చెప్పారు. తొలుత నగరం-సజ్జావారిపాలెం రహదారిలోని జంగిల్‌ను తొలగించారు.

## షేక్ కాలేషాకు సత్కారం



వేటపాలెం, మేజర్ న్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మంగళవారం బాపట్లలో నిర్వహించిన కార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా సత్కారం అందుకు న్నారు. భావపురి దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జి. నారాయణస్వామి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.దివ్యాంగుల సంక్షేమంకోసం షేక్ కాలేషా చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు చేయండి: సిపిఐ



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండలంలోని 24 గ్రామపంచాయతీలలో అంతర్గత రహదారులు నిర్మాణం చేయక పోవడం వల్ల గ్రామాల్లోని ప్రజలు నడిచేందుకు వీలు కూడా లేదని సిపిఐ నేత దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయ లేదని మండల కేంద్రమైన త్రిపురాంతకంలో ఆర్టీసీ బస్టాండ్ సముదాయంలో ఉన్నటువంటి గుంతులు పూడ్చక పోవడం వల్ల వర్షం వస్తే ప్రయాణికులు బాధలు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి నెలకొన్నదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టలేదని ఎన్నో ఏళ్ల నుండి అధికారులకు విశ్రాంతి భవనంగా ఉన్న త్రిపురవిహార్ అతిథి గృహం శిథిలావస్థలో ఉన్న కూడా ఎలాంటి నిర్మాణం చేయలేదని దీంతో అధికార పార్టీకి ప్రజలు కొంత మేర వ్యతిరేకమవుతున్నారన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు నిర్మాణాలు చేరుకోవడం వల్ల గణపవరం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులు రహదారి లేక నానా అవస్థలు పడుతు న్నారని ఈ విషయంలో అధికారులకు నాయకులకు తెలిసి కూడా ఎందుకు మౌనంగా ఉన్నారని శ్రీనివాస్ ప్రశ్నించారు అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ఈ ప్రభుత్వానికి మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని చేయవలసిన పనులు గుర్తుకు రాకపోవడం అంత చేయవల సిన పనులు గుర్తుకు రాకపోవడం ఎంతోవిచా రకరమని శ్రీనివాస్ విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే లోపు మండ లంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజాతరణ పొందాలని ప్రజలకు వ్యతిరే కమైన ఏ ప్రభుత్వం కూడా అధికారాన్ని నిలబె ట్టుకోలేవని శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.

## దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్నంలోని పాత బస్టాండ్ పక్కనే ఉన్న ఎన్జీవో భవనంలో దివ్యాంగులు మంగళవారం సమావేశం అయ్యారు. డిసెంబర్ 3నప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా వారోత్సవ సభ కార్యక్రమం జరిగి ఉన్న ది ఈ సభ ముఖ్య అతిథి గడిపూటి నారాయణ స్వామి వ యో వృద్ధుల సంక్షేమ శాఖ చైర్మన్ మాట్లాడుతూ ఈ సభలో ఇచిన సమస్యలను రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేశారు వికలాంగుల సంక్షేమ శాఖ ఏ. డీ మాట్లాడుతూ దివ్యంగుల బ్యాక్ లగ్ పోస్టులు విడుదల చేస్తా నని, ఉపకరణాలు అందిస్తానని అన్నారు, భవ పురి దివ్యంగుల సేవా సమితి ఆదిశేషు మాట్లా డుతూ రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులు అందరికీ 300 యూనిట్లు ఉచిత కరెంట్ ఇవ్వాలని కోరారు. పిట్ల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిం చాలని అన్నారు. కొకి రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ పెళ్ళికానుక రెండు లక్షల రూపాయలు రాజకీయ రిజర్వేషన్ ఐదు శాతం,ఇళ్ల స్థలం ఇల్లు కట్టిం చాలని అన్నారు. దివ్యంగుల నాయ కులు కంది వెంకటరెడ్డి, గొట్టిపాటి లక్ష్మణ్, కొల్లు మాధవి, దివ్యంగులందరూ పాల్గొన్నారు .



## స్వాములకు బిక్షవసతి అభినందనీయం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ, గోవిందా మాలధారణ స్వాములకు మంగళవారం సిఎస్ పురం ఒకటవ ఎంపిటిసి మన్నేపల్లి పెద్దన్న వెంకటసుబ్బమ్మ దంపతులు కుమారులు మన్నేపల్లి ప్రసాద్ సౌజన్య, మన్నేపల్లి వెంకటరవి శైల దంపతులు, మన్నేపల్లి నాగార్జునలు మనవరాలు వేదాన్సీ, మనుమడు వెంకట వివాన్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా స్వాములకు బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా స్వాములు బిక్షదాతలను పీఠం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, స్థానికులు, బిక్షదాత కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.




## నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

చీరాల, మేజర్‌న్యూస్: రహదారి భద్రత మనందరి బాధ్యత అని చీరాల రవాణాశాఖఅధికారి (ఎంవిఐ)రామకృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక విజ్ఞాన భారతి హైస్కూల్ లో విద్యార్థులకు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.రవాణాశాఖ నిభందనలు పాటించి వాహనాలు నడపాలని, నాలుగు రోడ్ల కూడలిలో జిబ్రా లైన్స్ ను అనుసరించి వాహనాలు నడపాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అతి వేగం అత్యంత ప్రమాదకరమని సూచించారు. మైనర్ లు వాహనాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ ను పొంది ఉండాలని వాహన పత్రాలు పొల్యూషన్ ఇన్సూరెన్స్ పేపర్లు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, రవాణా శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చలికాలం జాగ్రత్తలు పాటించాలి: డాక్టర్ పృథ్వీ గణేష్



రేపల్లె, మేజర్‌న్యూస్: చలికాలంలో ఆరోగ్య సమస్యలు దరి చేరకుండా చలి నుండి శరీరాన్ని కాపాడుకుంటూ ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యశాల సూపర్నిడెంట్ డాక్టర్ పృధ్వి గణేష్ అన్నారు. చలి కాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ వివరించారు. చల్లని చలికాలం ఆరోగ్యంపై చాలా ప్రభావాన్ని చూపుతోం దన్నారు. శీతాకాలంలో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, వైరల్ జ్వరాలు, ఆస్తమా, చర్మం పొడిబారి పోవడం వంటివి ఎక్కువగా వస్తాయన్నారు. చలికాలంలో తేమ శాతం బాగా తగ్గిపోవడంతో చర్మంలోని తేమ ఇగిరి పోయి, చర్మం పొడిబారి పోతుందన్నారు. పెదవులు, చెంపలు చిట్లిపోవడం, కాళ్ళు, చేతులలో పగుళ్ల రావడం, దురద పెట్టడం వంటి సమస్యలు వస్తాయన్నారు. పొడి బారిన చర్మంకు మాయిశ్చరైజర్ క్రిములు, కొబ్బరి నూనె రాయాలన్నారు. దాహం వేసిన, వేయకపోయిన నీరు ఎక్కువగా త్రాగాలన్నారు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలన్నారు. చలికాలంలో రక్తనాళాలు, ధమనులు సంకోచించి బీపీ పెరిగి గుండెపోటుకు గురి అయ్యే ప్రమాదాలు ఉన్నాయన్నారు. చలికి కీళ్ల బిగిసిపోయి కదలికలు కష్టంగా చేస్తాయని, దాన్ని నివారించేందుకు కీళ్లను తరచూ కదలిస్తుం డాలన్నారు. చలికాలం జీర్ణశక్తి మందగిస్తుందని కూరగాయలు, పండ్లు తీసుకుంటూ కొవ్వులు, పాల ఉత్పత్తులు, మాంసం, తక్కువగా తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తులు, ఆస్తమా రోగులు మంచు పడే సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలన్నారు. పిల్లల చర్మం సున్నితంగా ఉండటం వల్ల చలి మరంతగా వేధిస్తుందని, శరీరాన్ని ఆలివ్ ఆయిల్, కొబ్బరి నూనెతో మసాజ్ చేయాలన్నారు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయించి కొద్దిగా తడిగా ఉన్న శరీరంపై మాయిశ్చరైజర్ క్రీమ్ పెట్టాలన్నారు. తెల్లవారుజామున పొగ మంచు ఎక్కువగా ఉంటుందని సూర్యోదయం తర్వాత వాకింగ్, వ్యాయామం చేసుకోవాలన్నారు. చలి నుండి రక్షణ పొందటానికి ఉన్ని దుస్తులు, స్వెటర్లు, మాస్కులు, మఫ్లర్లు వాడాలన్నారు. శీతాకాలం సీజనల్ వ్యాధులతో బాధపడేవారు సమీపంలోని వైద్యశాలలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను పొందాలని డాక్టర్ పృధ్వి గణేష్ విజ్ఞప్తి చేశారు.

## సిపిఐ ఘనంగా కామ్రేడ్ మేకా శశిరేఖమ్మ వర్ధంతి




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మహిళా సమైక్య నాయకురాలు కామ్రేడ్ మేక శశిరేఖమ్మ 17వ వర్ధంతి సందర్భంగా త్రిపురాంతకం సిపిఐ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామాయణం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటువంటి నాయకురాలను జ్ఞప్తి చేసుకోవడానికి ఈ నెల 27వ తేదీన త్రిపురాంతకం సిపిఐ కార్యాలయం వద్ద శంకర్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో అంధత్వ నివారణ సంస్థ సౌజన్యం తో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి శుక్లాలు ఉండి ఆపరేషన్ చేయించుకోవలసిన వారందరూ 27వ తేదీ ఉదయం 8గంటలకు త్రిపురాంతకంలోని సిపిఐ కార్యాలయం వద్దకు చేరుకొని పరీక్షలు చేయించుకొని వెళ్లాలని, చేయించుకున్న తదనంతరము శంకర కంటి ఆసుపత్రి వారే వారిని అర్హులైన వారిని బస్సుల లోనే ఉచితంగా తీసుకొని వెళ్లి కంటి ఆపరేషన్లు చేయబడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపచారి పాల్గొన్నారు.

## నేడు ఒంగోలులో జరిగే సిఐటియు నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, రైతుల పంటలు గిట్టుబాటు ధరలు అమలు చట్టం చేయాలని, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ 2025బిల్లు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నవంబర్ 26న జరుగుతున్న నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు గ్రానైట్ కార్మికులను కోరారు గ్రానైట్ క్వారీ గేట్ మీటింగ్లో కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకి ఉపయోగపడే విధంగా నాలుగు లేబర్ కోడ్సను తీసుకువచ్చిందని దీనివల్ల కార్మికుల తీవ్ర నష్టం జరుగుతుందని పని గంటలకు పెంపు,సమ్మె హక్కు, యూనియన్ రిజిస్ట్రేషన్, బేరసాలలోడే హక్కు,ఉద్యోగ భద్రత కోల్పోతారన్నారు. ఇంకో వైపు రైతాంగం పండించిన పంటలు గిట్టుబాటు ధరలు లేక అప్పులో కోరుకుపోయారని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టడానికి నల్ల చట్టాలను దొడ్డి దారిన అమలు చేస్తుందని గత పోరాట సందర్భంగా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటే అమలు చేయలేదని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా కార్మిక –కర్షక ఐక్యత జరుగు ప్రదర్శనలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా నవంబర్ 26న ఒంగోలులో జరుగుతున్న నిరసన ప్రదర్శనను కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు ఆంజనేయులు గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వీర ఆంజనేయులు కార్మికులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో 'రైతన్న మీకోసం'



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ సూచనలతో మంగళవారం చీమకుర్తిలో "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తూర్పు బజారులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా లబ్ది పొందిన రైతుల ఇళ్ళకు ప్రభుత్వ సచివాలయ సిబ్బంది వెళ్ళి కరపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు ప్రభుత్వ లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికలు, పంటల అభివృద్ధికి చర్యలు, అన్నదాతలకు చేరుతున్న లబ్ధిల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి.చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య , సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు,సెక్రటరీ అవనిగడ్డ శేషయ్య , కాట్రగడ్డ ఏడుకొండలు, యడ్లపల్లి సురేష్, మందాటి చిరంజీవి, ఉన్నం హనుమంతరావు, గొల్లపూడి సుమంత్, పోకూరి జయశంకర్, బాశమ్ చౌదరి, జాగర్లమూడి సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయాధికారి డివి భాస్కర్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తితో దాడి చేసిన నిందితుడి అరెస్ట్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద మంతనాల చెంచు గిరిజన గ్రామంలో ఆర్తి అంకన్న భార్యకు మందు తాపిన సంఘటనలో అర్తి అంకన్న, అర్తి నాగన్నకు ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలోఅర్తి నాగన్న ఆవేశముతో తన వద్ద ఉన్నకత్తితో ఆర్తి అంకన్న గుండెపై పొడవడంతో అంకన్న బంధువులు దోర్నాల ప్రభుత్వ వైశాల్యం తరలించగా వైద్యాధికారి మృతి చెందాడని చెప్పారు. అంకన్న తండ్రి రామారావు దోర్నాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు దోర్నాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆర్తి అంకన్న తండ్రి రామారావు, 23 సం. చెంచు కులం, పెద్ద మంతనాల గ్రామము, దోర్నాల మండలం. అరెస్ట్ కాబడిన ముద్దాయి ఆర్తి నాగన్న తండ్రి పెద్దన్న ఏ చిన్న అంకన్న ఏ చిన్న అంకుల్, వయస్సు 20 సంవత్సరాలు, చెంచు కులము, పెదమంతనాల గ్రామము, దోర్నాల మండలం దోర్నాల మండలం పెద్ద మంతనాల గ్రామానికి చెందిన మృతుడు,తన తల్లి దండ్రులతో కలసి అడవి కర్రలు అమ్ముకొని జీవనం చేస్తున్నట్లు, మృతునికి సుమారు ఒక సంవత్సరం క్రితం యర్రగొండపాలెం గ్రామనికి చెందిన దేవమ్మతో వివాహం అయ్యి, ఒక నెల వయస్సు కలిగిన మగ పిల్లవాడు సంతానం కలదు. ఈ క్రమంలో ది. 20.11.2025న అర్ధ రాత్రి సమయంలో మృతుడు, తన తల్లిదండ్రులతో కలసి అడవి కర్రలు అమ్ముకోవడానికి పెద్దఆరవీడు మండలం కుంట గ్రామానికి వెళ్ళి, అడవి కర్రలు అమ్ముకొని తిరిగి మధ్యాహ్నం సుమారు 03.00 గంటలకు ఇంటికి రాగా, మృతిని భార్య దేవమ్మ మద్యం తాగి ఉండగా, మృతుడు తన భార్యతో మద్యం ఎందుకు తాగావు? నీకు మద్యం ఎవరు ఇచ్చారని అడుగగా,బందువు అయిన ముద్దాయి ఆర్తి నాగన్న తనకు మద్యం ఇచ్చినాడని చెప్పగా, మృతుడు తన కుటుంబ సభ్యులతో కలసి ముద్దాయి వద్దకు వెళ్ళి, తన భార్యకు మద్యం ఎందుకు ఇచ్చినావని అడుగగా,ముద్దాయి కోపంతో మృతుడితో గొడవ పెట్టుకొని,తన వద్ద దాచుకొన్న కత్తితో మృతుడిపై దాడి చేసి, మృతుడిని గుండెలమీద పొడవగా, బలమైన రక్త గాయం వలన చనిపోయినట్లుగా ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు పై తెలిపిన కేసు నమోదు చేసి, పోలీస్‌లు దర్యాప్తు చేసి ఈ రోజు పై తెలిపిన ముద్దాయిని, సాయంత్రం 18.30 గంటలకు బోడే నాయక్ తండా అడ్డ రోడ్డు వద్ద, మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేయడమైనదని ఎర్రగొండపాలెం సిఐ కె.అజయ్ కుమార్ తెలిపారు. దోర్నాల ఎస్ఐ వి.మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ వరంలో 'రైతన్న మీ కోసం'



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరీక్సన్ బాబు సూచనల మేరకు ఐటీ వరం గ్రామంలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొట్ల గోవిందు, ముటుకుల సొసైటీ చైర్మన్ పావులూరి యోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రభుత్వ లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, పంటల అభివృద్ధి చర్యలు, అన్నదాతలకు చేరనున్న లబ్ది గురించి వివరించారు. అనంతరం అన్నదాత సుఖీభవ వంటి రైతు సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల అధ్యక్షులు పొట్ల గోవిందు మాట్లాడుతూ రాబోయే నాలుగు సంవత్సరాల్లో ప్రతి రైతు రాజు లా బతికే పరిస్థితులను సృష్టించడం కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలగంటున్న స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా రాష్ట్ర అభివృద్ధిని ముందుకు నడిపేందుకు కూటమి కృషి చేస్తోంది. 2047 నాటికి రైతు తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రాంత రైతులు ఈ కార్యక్రమానికి మంచి స్పందన తెలిపి, తమ సమస్యలను నాయకులకు తెలియపరిచారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలు గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం అవుతాయని నేతలు నమ్మకం వ్యక్తం చేశారు.

# మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు: ఎస్.టి.ఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటిగుండ్ల గ్రామంలో దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రైతన్న మీకోసం ప్రోగ్రాం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పోగ్రామ్ మంగళవారం నిర్వహించారు ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మహిళల పక్షపాతి మన చంద్రబాబు నాయుడు మహిళల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి కుటుంబానికి యజమానిని చేసిన ఘనత మన ముఖ్యమంత్రి తెలియజేశారు. యోజన డబ్బులు రైతులు ఖాతాల్లో పడిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి పాంప్లెట్ అందజేసి రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు సూత్రాలతో వ్యవసాయం చేయమని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి కందుల వెంకట సుబ్బారెడ్డి, యూనిటీ ఇన్చార్జి దేవి రెడ్డి రాజారెడ్డి, మండల కందుల వెంకట సుబ్బారెడ్డి, కార్యనిర్వాహ కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతి రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఏ.సుబ్బలక్ష్మి, సొసైటీ డైరెక్టర్ వేశపోగు రాజేష్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఎండ్లూరి అశోక్, గ్రామ తెలుగుదేశం నాయకులు శ్యామల పుల్లారెడ్డి తిరుపతిరెడ్డి గాయం కృష్ణారెడ్డి, అగ్రికల్చర్, సచి వాలయం సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఐఎంఏ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐఎంఏ నూతన కార్యవర్గం ఎకగ్రీవం అయ్యింది. ఎలక్షన్ కమీషన్ డా.మన్నే వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా డా. ఎ. నాగయ్యనాయుడు, యం. ఆనంద్, కోశాధికారిగా డా.కె సుధాకర్‌లు ఎకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఎన్నికల కార్యక్రమాన్ని ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.జాలాది మణిబాబులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డా. శివ సీతారామయ్య, డా. అపర్ణ, డా. స్నేహ, స్వాతి, ప్రశాంతి, డా. రంగనాథ్ బాబు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఈనెల 26 తేదీన 76వ రాజ్యాంగ ఆమోద 76వదినోత్సవాన్ని దళిత బహుజనులు ఘనంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. మంగళవారం బాపట్ల కలెక్టరేట్ వద్ద జరిగిన విలేకరులతో జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడు తూ, దళితుల పోరాటాలు, ఆచరణ వల్లే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారింగా నిర్వహించటం 2015లో మొదలైంద న్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడమంటే అంత సులువు కాదన్నారు. అందుకే రాజ్యాంగ రూప కల్పనకు రెండేళ్లకు పైనే సమయం పట్టింద న్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగం రూపొందిందన్నారు. భారత పార్లమెంట్ ఆమోదం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ప్రతిని 1949 నవంబర్ 26న పార్లమెంటు ఆమోదించిందన్నారు. ఈ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని, జనవరి 26న రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని (గణతంత్ర దినోత్సవం) నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్, బాపట్ల జిల్లా బీఎస్పీ అధ్యక్షులు గుదే రాజారావు, ప్రకాశం జిల్లా మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమన్ రవి, గొర్రెముచ్చు ఏలియా తదితరులు పాల్గొన్నారు.



## ఓబన్నపాలెంలో 'రైతన్నా మీకోసం'

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రైతన్నా... మీకోసం కార్యక్రమం భాగంగా ఓబన్నపాలెం గ్రామంలో మండవ. వెంకటేశ్వర్లు, మండవ. హరిబాబు కట్టా. కోదండ రామయ్య, పోకూరి రామలింగేశ్వరరావు తదితర రైతులతో వ్యవసాయ, అనుబంధరంగ కార్యకలాపాలు గురించి చర్చించిన ఎమ్పిడిఓ తేళ్ల. రవి కుమార్, వ్యవసాయ అధికారి పోతినేని. వెంకటరావు అగ్రికల్చర్ అసిస్టెంట్ జెన్నిత్ ప్రసన్న పలువురు విలేజ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు ప్రభుత్వ రైతులు కోసం తీసుకుంటున్న వివిధ చర్యలు పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కొందరు రైతులు మాట్లాడుతూ తెల్ల సెనగలు గిట్టుబాటు ధర లేనందున 2018 నుంచి కోల్డ్ స్టేజిలో మగ్గిపోతున్నాయని, పొగాకు కూడా రైతుల వద్ద ఉన్న మొత్తాన్ని కొనుగోలు చేయనందున కొంత మంది తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. బ్లాక్ బార్లీ నువ్వులుకు గిట్టుబాటు ధరలు లేవని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం యాప్‌ను రైతుల మొబైల్ ఫోన్ నందు డౌన్లోడ్ చేయడం జరిగింది.

## నెరవేరిన అద్దంకి నియోజకవర్గ ప్రజల లక్ష్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: సంవత్సరాలు తరబడి అద్దంకి నియోజకవర్గ ప్రజలు రెవిన్యూ డివిజన్, ప్రకాశం జిల్లాలోకి అద్దంకి నియోజకవర్గం ఈ రెండు సమస్యల సాధన కొరకు ప్రజాఉద్యమం సాగుతూ వస్తుంది. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాడు ఈ బాధ్యతను భుజానికి ఎత్తుకున్న అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ., ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నది. అన్నింటికి అతీతంగా రాజకీయ పార్టీల మిత్రులు అందరి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో ఈ రెండిటిని సాధించుకోగలిగామని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు తెలియజేశారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 2017లో అద్దంకిని రెవిన్యూ డివిజన్ చేయాలని, నామ్ రోడ్డు సరైన కొలతలతో నిర్మాణం జరగాలని మండుటెండలో 57 రోజులు రిలే నిరాహార దీక్షలు, పోస్ట్ కార్డు ఉద్యమం కొనసాగాయి. ఆ ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా 2017 లో తనను, ఉద్యమ బాధ్యుడు అయిన సిహెచ్ గంగయ్యను అద్దంకి పోలీసులు అరెస్టు చేశారని త్రిమూర్తులు అన్నారు. తర్వాత 2022 లో అశాస్త్రీయంగా జిల్లాల విభజన లో అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లాలోకి మార్చడం వ్యతిరేకించిన ప్రజలకి మద్దతుగా ప్రజాసంఘాల తరపున అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ బాధ్యత తీసుకు న్నదన్నారు. నేడు అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోకి, అద్దంకిని రెవెన్యూ డివిజన్ సాధించుకోవడం లో,పోరా టంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు, ధన్యవాదాలు అని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అన్నారు.

## మండల టిడిపి అధ్యక్షుడును సత్కరించిన నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం మండలంలోని కంభంపాడు టిడిపి నాయకులు, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. స్థానిక మండల టిడిపి కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించిన రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు సమన్వయంగా ఉండాలని టిడిపి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి ప్రతిపక్ష వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారం తిప్పికొట్టాలని స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాడు టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలపై విచారణ చేపట్టాలని డిమాండ్







వేటపాలెం, మేజర్‌న్యూస్:వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల భవన నిర్మాణాలపై గ్రామస్థులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. పాఠశాల భద్రతా ప్రమాణాలు, నిర్మాణాల చట్టబద్ధత, అనుమతుల పారదర్శకతపై అధికారులు విచారణ జరపాలని వారు కోరుతున్నారు. గ్రామస్థుల సమాచారం ప్రకారం, ఒకప్పుడు అత్యవసర మార్గంగా ఉపయోగించిన పాఠశాల ముందు భాగంలోని దారిలో సుమారు మూడో వంతు భూభాగాన్ని మూసివేసి గదిని నిర్మించి, తరగతి గదిగా వినియోగిస్తున్నారని ఆక్షేపించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులను సురక్షితంగా బయటకు పంపే మార్గం ఆవరణలో చిక్కుకునే ప్రమాదముందని పేర్కొన్నారు. "కొత్త గదికి పంచాయతీ లేదా పట్టణ ప్రణాళిక శాఖ అనుమతి ఉందా? మొత్తం భవనం చట్టబద్ధంగా నిర్మించబడిందా? అత్యవసర మార్గాలు పిల్లల సంఖ్యకు సరిపోతున్నాయా?" వంటి ప్రశ్నలను గ్రామస్థులు లేవనెత్తుతున్నారు. అలాగే అగ్నిమాపక పరికరాలు, సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది ఉన్నారో లేదో స్పష్టత లేని విషయమని అన్నారు. అదనంగా, తరగతి గదులు, మలమూత్రాల గదులు, గాలి ప్రసరణ, ఆటస్థలం, కంపౌండ్ గోడ వంటి కనీస సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశంపై కూడా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. పాఠశాల గుర్తింపుపత్రం, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్, అగ్నిమాపక ధృవీకరణ వంటి పత్రాలు చెల్లుబాటు లో ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేశారు. భవన పన్ను వర్గీకరణ విషయంపై కూడా ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. "ఇంటి పన్ను కడుతున్నారా? లేక వాణిజ్య పన్నుగా చూపుతున్నారా?" అని కోవెల వద్ద సమావేశమైన గ్రామస్థులు ప్రశ్నించారు. అలాగే పాఠశాల వాహనాలు ప్రత్యేక విద్యార్థుల రవాణా అనుమతులతో నడుస్తున్నాయా, రవాణా శాఖ నిబంధనలు పాటిస్తున్నాయా అన్న ప్రశ్నలపై స్పష్టత అవసరమని తెలిపారు. విద్యాశాఖ, పంచాయతీ, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, రవాణా శాఖ అధికారులను వెంటనే విచారణకు దింపాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. "పిల్లల ప్రాణాలకు సంబంధించిన విషయంలో రాజీ ఉండదు" అని గ్రామస్థులు స్పష్టం చేశారు.




## బాపట్లలో సిపిఐ బలోపేతానికి రూపకల్పన: సిపిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న తరుణంలో శతవసంతాల వేడుకలను ఖమ్మం గడ్డపై దేశవ్యాప్త బహిరంగ సభ భారీ ర్యాలీ నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేగ ప్రభాకర్ తెలిపారు మంగళవారం బాపట్లలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మేకల వెంకాయమ్మ అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ లో పేదలకు ఒరిగిందేమీ లేదని మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు దారదత్తుని చేయటం అన్యాయమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్షాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కోల వీరాంజనేయులు పొట్లూరి అంకమ్మరావు జే రత్నకుమారి ఆట్ల పులి రెడ్డి మేకల రవణమ్మ తదితరులు పాల్గొన్నారు



## గ్రామ గ్రామాన రైతన్న మీకోసం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతులకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చసేందుకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని బాబాజీ పాలెం గ్రామంలో రైతన్న మీకోసం సర్వేలో పాల్గొని మాట్లాడారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త ఆలోచనలు పంచుకుంటూ మార్పునకు నాంది పలుకుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి అన్నదాతలు అందరూ తోడ్పాటును ఇవ్వాలని కోరుకుంటూ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ప్రతి రైతు కుటుంబం ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నజీర్ అహ్మద్, టిడిపి నాయకులు గాలి వాసు, షేక్ మీరా, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పంటలను పరిశీలించిన ఎన్జీవో ప్రతినిధుల సంఘం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ-మ్యానేజ్డ్ నాచురల్ ఫార్మింగ్ కార్యక్రమాన్ని అధ్యయనం చేయడానికి ఏపీ ఆర్ వైఎస్-ఎస్, ఎన్ఆర్ఓ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన స్విస్ ఎయిడ్ భాగస్వామ్య ఎన్జీవోల ప్రతినిధుల బృందం మంగళవారం ముండ్లమూరు మండలంలోని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న ఏటీఎం మోడల్, కందిలో అంతర పంటలను పరిశీలించారు. ప్రకాశం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి ఆధ్వర్యంలో ఈ సందర్శన జరిగింది. స్విస్ ఎయిడ్ సంస్థ తమ భాగస్వామ్య సంస్థలైన డిఆర్ సిఎస్‌సి (సుందర్బన్స్ -పశ్చిమ బెంగాల్), భిత్తిభూమి (బర్గఢ్ -ఒడిశా), సహజ సమృద్ధి (ధార్వాడ్-కర్ణాటక)తో కలిసి ఆగ్రో ఎకాలజీ ప్రాజెక్టులను క్లస్టర్ విధానంలో అమలు చేస్తోంది. ప్రతి ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు 1500 మంది రైతులను చేరవేస్తూ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వీరి ముఖ్య లక్ష్యం. ఈ సందర్శనలో భాగం గా బృందం ముందుగా శంకరాపురంలో బిఆర్‌సి సెంటర్‌ను సందర్శిం చారు. ఆ గ్రామంలో డిపిఎం సుభాషిణి జిల్లా ఏపీ సీ ఎన్ ఎఫ్ అమలు తీరును విశదీకరిస్తూ జిల్లా ప్రొఫైల్, యూనివర్సల్ నైన్ ప్రిన్సిపిల్స్, ఇన్‌పుట్ ప్రిపరేషన్స్, సీడ్ పెలెటైజేషన్, బోటానికల్స్, బయో-ఫార్ములేషన్స్‌పై ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. తరువాత బృందం ముండ్లమూరు మండలంలోని ప్రదర్శన క్షేత్రాలను సందర్శించారు. ఈ క్షేత్రస్థాయి అధ్యయనంలో ప్రకాశం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి, ఎస్‌పిఎంయు టీమ్ ఉమేయన్, కృష్ణా రావు, ప్రమీల, డిపిఎంయు టీమ్, పకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## స్త్రీ, పురుష సమానత్వంపై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్త్రీ పురుష సమానత్వం పై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తహసిల్దార్ గీతా రాణి అన్నారు. మంగళవారం మండల కాంప్లెక్స్‌లోని వెలుగు కార్యాలయంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్త్రీ-పురుష సమానత్వ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో ర్యాలీ నిర్వహించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నెల రోజులపాటు దేశవ్యాప్తంగా ఈ క్యాంపెయిన్ చేపట్టడం సంతోషకర మన్నారు. మహిళా సాధికారత, లింగ వివక్ష నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. మండల స్థాయిలో నిర్వహించాల్సిన కార్యాచరణ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై జనార్ధన్, ఎంపీడీవో కార్యాలయ అధికారి శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, డీఆర్‌డీఏ-వెలుగు ఏపీఎం కె. అంజిబాబు, సీసీ చిన్నారావు, అనురాధ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనివేములపాడు గ్రామంలో మంగళవారం గ్రామస్తులతో ఆన్లైన్ మోసాలపై ఎస్సై కె.మాధవరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తగిన సమాచారం పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని అలాగే గ్రామ శివారులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుట వలన ప్రమాదాలు గురవుతున్నాయని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు పొంది హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు అనంతరం డ్రింకింగ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఈ చలానా రాశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రయాణికులు, వాహనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 28న మెగా జాబ్ మేళా

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు యువతకు బంగారు అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్వి, ఈటీఎన్ అండ్ ఎల్ డిగ్రీ కళాశాల పామూరులో ఈ నెల 28 న విశాల స్థాయిలో మేగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు, ప్రిన్సిపాల్ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువత ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఇంట ర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. టదేశవ్యాప్తంగా పేరుగాంచిన హెటెరో, బజాజ్ అలియాంజ్, లూకాస్ టివిఎస్, హీరో, డైకిన్, టాటా ఎలక్ట్రానిక్స్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్, క్యాక్టస్, మిడ్‌వెస్ట్, డీబీఎస్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ12వేలు నుండి 25వేలు వరకు జీతం ఇస్తుంద న్నరు. ఇంటర్వ్యూకు హాజరయ్యే యువతి, యువ కులు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటో లు, బ్యాంక్ అకౌంట్‌తో హాజరు కావాల న్నారు. వివరాలకు 8008822821, 7997151082 సంప్రదించాలన్నారు.

## ఇంకొల్లులో క్షుద్రపూజల కలకలం

ఇంకొల్లు మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇంకొల్లులో మంగళవారం క్షుద్రపూజల కలకలం నెలకొంది. ఇంకొల్లు నుండి పావులూరుకు వెళ్లే రహదారిలోని పొలాల్లో తూముల వద్ద ఈ క్షుద్ర పూజలు చేసినట్లుగా ఉన్న ఆనవాళ్ళను అటుగా పొలం పనులకు వెళుతున్న రైతులు చూసి, గ్రామ స్తులకు తెలియజేసారు. క్షుద్ర పూజలు చేసినట్లుగా అనుమానిస్తున్న ప్రాం తంలో నిమ్మకాయలు, పసుపు, కుంకమ బొమ్మలు, దీపాలు తదితర సామగ్రి ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. క్షుద్ర పూజల కలకలంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఎవరైనా క్షుద్ర పూజలు చేసారా లేక మరి ఏం జరిగిఉం టుందో ననే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

# స్వామిత్వతో ఆస్తి వివాదాలకు చెక్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని ఎం.ముప్పాళ్ళ, పోతవరం, నాగులుప్పలపాడు నందు స్వామిత్వ సర్వేపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరిగినది. స్వామిత్వ సర్వే వలన గ్రామాలలో గృహ యాజమాన్య హక్కులను అందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక కేంద్ర పథకం. ఇది డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూమిని సర్వే చేసి, మ్యాపింగ్ చేసి, గ్రామీణ గృహ యజమానులకు ఆస్తి కార్డులను జారీ చేస్తుంది. దీని లక్ష్యం ఆస్తి వివాదాలను తగ్గించడం, గ్రామీణ ప్రణాళికను మెరుగుపరచడం మరియు ఆస్తిని ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకోవడానికి వీలు కల్పించడం. గ్రామాల్లోని ఇళ్ళను డ్రోన్ల సహాయంతో సర్వే చేసి, మ్యాపింగ్ చేసారు. అటు పిమ్మట ప్రత్యేక్ష సర్వే నిర్వహించడం జరిగింది. సదరు సర్వే వివరాలు వెబ్ పోర్టల్ నందు నమోదు చేయడం అయినందున, వాటి వివరాలు గృహ, ఆస్థి యజమానులకు 9(2) నోటీసు ద్వారా తెలియపరచి అభ్యంతరాలు ఉన్నయడల సరి చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ముగిశాక గృహ యజమానులకు 'ఆస్తి కార్డులు' లేదా టైటిల్ డీడ్‌లు అందిస్తారు. ఈ కార్డుల ద్వారా ఆస్తిపై యజమానులకు చట్టబద్ధమైన యాజమాన్య హక్కు లభిస్తుంది. ఆస్తి హక్కుల స్పష్టత ద్వారా ఆస్తి వివాదాలను తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఆస్తి కార్డులు గ్రామీణ ప్రజలు తమ ఆస్తిని ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకుని, రుణాలను, ఇతర ఆర్థిక ప్రయోజనాలను పొందేందుకు సహాయపడతాయి. గ్రామీణ ప్రణాళిక, ఆదాయ సేకరణను మెరుగుపరచడానికి ఖచ్చితమైన భూ



రికార్డులు, జిఐఎస్ మ్యాప్‌లను రూపొందించడం సాధ్యమవుతుందని నాగులప్పలపాడు గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో తేళ్ళ రవికుమార్ పేర్కొన్నారు. ఎమ్.ముప్పాళ్ల గ్రామసభలో డిఎల్పిఓ పద్మ, పోతవరం గ్రామసభలు, డిప్యూటీ ఎమ్పిడిఓ ఎస్.సునీల్ బాబు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి: సిఐ అస్సాన్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మోటారు వాహన సాధకులు నిత్యం రాకపోకలు సాధినిత్యం రాకపోకలు సాగి స్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వేగంగా నడుపుతూ విలువైన ప్రాణాలకు ప్రమాదం లేకుండా వాహనాల నడపాలని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ అన్నారు. వాహనాలు నడిపేవారు మద్యం సేవించకుండా వాహనాలు నడపాలనితప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు వాహనంకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్స్ వెంట తెచ్చుకోవాలని ట్రాఫిక్ రూల్స్ కు అనుగుణంగా వాహనాలు నడపాలని అలా పాటించని యెడల వాహనదారులపై చట్టఎ రమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ అస్సాం హెచ్చరించారు. వాహన చోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తొందరపాటుతో అతివేగంగా వాహనాలను అడిగితే జరిగే ప్రమాదానికి ప్రమాదానికి గురైన వారి కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు పడతాయో ఒకసారి వెనుతిరిగి చూసి ఆలోచించాలని సిఐ అన్నారు. నిత్యం జీవనగమనంలో హడావుడిగా రాకపోకలు సాగించేవారు ప్రభుత్వ విధానాలు పాటించి వాహనాలు నడిపేవారు వారి ప్రాణాలకే కాక ఎదుటివారి ప్రాణాలకు కూడా ప్రమాదాలకు కారుకులవుతున్నారని ఇలాంటి విషయాల్లో ప్రాణం విలువ తెలుసుకొని వాహనాలు నడపాలని అలా అనుసరించని వారిపై చట్టపరంగా చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## నేడు వజ్రోత్సవ వేడుకకు తరలిరండి: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు బుధవారం ఉదయం 10 గంటలకు హెచ్‌సిఎం కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే భారత రాజ్యాంగ ఆమోద వజ్రోత్సవ వేడుకలో దళిత బహుజనులు పాల్గొనాలని దళిత హక్కుల పరి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు కోరారు. మంగళవారం ఒంగోలు లోని తన కార్యాలయం లో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడు తూ కలెక్టర్ పి.రాజాబాబు సహా జిల్లా అధికా రులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా అధికారికంగా జరుగు తున్న ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ రాజాబాబు హెచ్‌సియం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్ర హానికి తొలుత పుష్పమా లంకరణ చేయటం ద్వారా ప్రారంభిస్తారన్నారు. హెచ్. సి.ఎం అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ దగ్గరున్న అంబేద్కర్ కాంస్య విగ్రహం వరకు ర్యాలీ ఉంటు ందన్నారు. 2014 వరకూ అంబేద్కరిస్టులు నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరిపే వారని, ప్రభుత్వం రాజ్యా ంగం అమలులోకి వచ్చిన జనవరి 26 గణ తంత్ర దినోత్సవాన్ని మాత్రమే నిర్వహిస్తూ వచ్చిందన్నారు. దళితుల డిమాండ్ మేరకు 2015 నవంబర్ 26 నుండి మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

## ఆడ మగ తారతమ్యం లేకుండా నవ సమాజాన్ని నిర్మించాలి




భట్టిప్రోలు,మేజర్ న్యూస్: కేంద్ర మంత్రి శైలేష్ కుమార్ సింగ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కేంద్ర అదనపు కార్యదర్శి జిపికే.అనిల్ కుమార్ల ప్రత్యక్ష ప్రసంగాన్ని భట్టిప్రోలు మండల పరిధిలోని యూనిమేటర్లు, మండల సమాఖ్య కార్య నిర్వాహక సభ్యులు, ప్రతినిధులు,మండల స్థాయి అధి కారులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. తదనంతరం మండల ప్రజ పరిషత్ సమావేశ హాల్ నందు జాలాది ధనలక్ష్మీ అధ్యక్షతన ఎంపీపీ దావూరి వెంకట లలితా మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఉన్న స్త్రీ విద్యా వంతులుగా ఎదిగితే సమ సమాజానికి దోహద పడుతారన్నారు. ఎంపీడీవో సాతులూరి వెంకట రమణ మాట్లాడుతూ కుటుంబాలలో నీ ఆడ, మగ పిల్లలను తారతమ్యం లేకుండా మంచి అలవాట్లు నేర్పి సమ సమాజానికి తోడ్పడేలా చూడాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,సిసిలు దాసరి హను మత్ పొనుగోటి నరేంద్ర,బత్తుల శిరీష, సిఆర్పి లు అనూరాధ,సరిత, మండల సమాఖ్య కార్యని ర్వాహక సభ్యులు యానిమేటల్లో పాల్గొన్నారు.



## అధికారులతో ఎమ్మెల్యే టెలికాన్ఫిడెన్స్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, హౌసింగ్ సిబ్బంది, ఈఈ హౌసింగ్ మరియు పీడీ హౌసింగ్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పి ఎం ఏ వై (గ్రామీణం) సర్వే పురోగతిపై సమీక్షిస్తూ, సర్వే పనిలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని నివాసహీన పేద కుటుంబాలు తప్పనిసరిగా సర్వేలో చేర్చబడాలి అని సూచించారు. ఈ సర్వే పనిని ఫీల్డ్ సిబ్బందికి (సర్వేయర్లు) అప్పగించి నవంబర్ 30వ తేదీలోపు ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తిచేయాలని గౌరవ ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.



## బుదాల యెసోబుని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం పెద్ద యాచవరం గ్రామంలో బుదాల యెసొబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్‌లో శాస్త్ర చికిత్స అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుం టుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పరామర్శించారు.

## యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షుడు సిద్ధం పాపారావు తెలిపారు. చిన్నగంజాం జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు కె.రామరావు, రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి పి.సురేష్ పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా బి.బిక్షాలు బాబు నిర్వర్తించారు. నూతన కమిటీలో గౌరవాధ్యక్షుడు ఎస్ వి సుబ్బారావు, అధ్యక్షుడు సిహెచ్.వెంకట్, సహాధ్యక్షుడు షేక్‌నాయబ్ రసూల్, మహిళా సహాధ్యక్షురాలు కెవిఎస్ సునీత, ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీనివాస రావు, కోశాధికారి నంగు శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి పి.హిమవం తేశ్వరి తదితరులు ఎన్నుకోబడ్డారు. అలాగే విభాగ కమిటీలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.